ఉత్సాహంగా ఎడ్లబళ్ల పరుగు పోటీలు

నిమజ్జన ఊరేగింపులో వరసిద్ధి వినాయకుడు

చీడికాడ, న్యూస్‌టుడే: వరసిద్ధి వినాయక నిమజ్జన మహోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం దిబ్బపాలెంలో జిల్లాస్థాయి ఎడ్లబళ్ల పరుగు పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది తరలివచ్చారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 11 ఎడ్లబళ్లు పోటీల్లో పాల్గొన్నాయి. మొదటి ఐదు స్థానాల్లో వరుసగా కె.జె.పురం ఆంజనేయస్వామి, కూంద్రం మరిడిమాంబ, నర్సయ్యపేటకు చెందిన ముమ్మిన శివతేజ, ముమ్మిన కనకరాజు, ఎం.కొత్తపల్లికి చెందిన నంబారు రామకృష్ణ బళ్లు నిలిచాయి. విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు. మధ్యాహ్నం అన్న సమారాధన అనంతరం వినాయకుడి విగ్రహ నిమజ్జన ఊరేగింపు ప్రారంభమైంది. మాజీ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ సర్పంచి రమణబాబు, అచ్చెన్నాయుడు, ఈశ్వరఅప్పారావు, లక్ష్మణరావు, ఈశ్వరరావు, గౌరినాయుడు, రమణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోటీలో దౌడు తీస్తున్న ఎడ్లబండి

అచ్యుతాపురం పారిశ్రామిక పార్కులో మరో ప్రతిష్ఠాత్మకమైన నెరోలాక్ పరిశ్రమ మెరవనుంది. ఇప్పటికే ఈ సంస్థ వివిధ రాష్ట్రాల్లో యూనిట్లు ఏర్పాటు చేసి అధిక సంఖ్యలో రంగులను ఉత్పత్తి చేయడంతో పాటు ఉపాధి కల్పిస్తోంది. అచ్యుతాపురంలో నాన్ సెజ్‌లో కన్సాయ్ నెరోలాక్ పెయింట్స్ పేరుతో నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ కంపెనీకి 33.06 ఎకరాల స్థలాన్ని 2017 జనవరిలో అప్పటి తెదేపా ప్రభుత్వం కేటాయించింది. రెండు దశల్లో నిర్మాణ పనులు చేసే ఈ కంపెనీ రూ. 350 కోట్లు పెట్టుబడులు పెడుతోంది. – అచ్యుతాపురం, రాంబిల్లి, న్యూస్‌టుడే

తుదిదశకు చేరుకున్న నెరోలాక్ పెయింట్స్ కంపెనీ

సెజ్‌లో మరో రంగుల పరిశ్రమ!

రూ. 350 కోట్లతో 33 ఎకరాల్లో నిర్మాణం

ఈ పరిశ్రమ ద్వారా మొదటి దశలో 105 మందికి ప్రత్యక్షంగా, 150 మందికి పరోక్షంగా ఉపాధి అందిస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. రెండో విడతలో ఇదేస్థాయిలో నిరుద్యోగులకు అవకాశం ఉంటుంది. కంపెనీలో పనిచేసేవారిలో ఎక్కువమందిని స్థానికులు, నిర్వాసితులకు అవకాశం ఇస్తామని చెబుతున్నారు. కంపెనీ ద్వారా ఎక్కువ మందికి ఉపాధి లభిస్తుందనే ఉద్దేశంతోనే ఈ కంపెనీకి సీఎం చంద్రబాబునాయుడు స్థలాన్ని కేటాయించారన్నారు.

అభివృద్ధికి ఊతం: ఏషియన్ రంగుల పరిశ్రమ, బ్రాండిక్స్, ల్యారస్, పెప్సీ బెవరేజస్, అభిజీత్ పెట్రోటెక్, ఐఓసీ బాట్లింగ్‌కంపెనీ, సెయింట్ గోబైన్ వంటి పరిశ్రమలు సెజ్‌లో పనిచేస్తున్నాయి. రాంబిల్లి మండలం పరిధిలో మోటూరుపాలెం పంచాయతీ భూముల్లో ఈ కంపెనీ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. సెజ్‌లో 140 పరిశ్రమలు ఇప్పటికే ఉత్పత్తులు కొనసాగిస్తుండగా దాదాపు ఫార్మా, రసాయన పరిశ్రమలే ఎక్కువగా ఉన్నాయి. నెరోలాక్ పెయింట్స్ యూనిట్ ప్రారంభమైతే ఈ ప్రాంతంలో ఇది రెండో రంగుల పరిశ్రమ కానుంది. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడనుంది.

తెదేపా ప్రభుత్వంపై నమ్మకంతో పనులు.. అచ్యుతాపురం నాన్ సెజ్‌లో ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి 2017లో సీఎం చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేశారు. కంపెనీ ప్రతినిధులతో ప్రత్యేకంగా అప్పట్లో ఆయన చర్చలు జరిపి 33 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. పరిశ్రమ ఏర్పాటు చేస్తే రాయితీలు అందిస్తామని ఎటువంటి ఇబ్బంది వచ్చినా నేరుగా తనతో మాట్లాడవచ్చని భరోసా కల్పించారు. సీఎం స్థాయి వ్యక్తే అన్ని చూసుకుంటానని నమ్మకంగా చెప్పడంతో ఈ పరిశ్రమ ఇక్కడ నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభానికి సిద్ధమైంది. 12ఏళ్ల పరిశ్రమలు రాక ఖాళీగా ఉన్న సెజ్ ప్రాంతాన్ని నాన్‌సెజ్‌గా మార్చడంతోపాటు పరిశ్రమలను తీసుకురావడానికి అప్పట్లో చంద్రబాబు చేసిన కృషిని నెరోలాక్ కంపెనీ ప్రతినిధులు గుర్తు చేసుకుంటున్నారు.

కంపెనీ ప్రధాన ద్వారం

ఈ ఏడాది చివరినాటికి ఉత్పత్తుల ప్రారంభం

అచ్యుతాపురం నాన్ సెజ్‌లో నెరోలాక్ పరిశ్రమ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది చివరి నాటికి కంపెనీ ఉత్పత్తులను ప్రారంభించనుంది. ఈ కంపెనీ ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

– హరిప్రసాదరావు, జోనల్ మేనేజర్, అచ్యుతాపురం

దివ్యాంగ విద్యార్థులకు ఎంత కష్టం?

నర్సీపట్నం, న్యూస్‌టుడే

దివ్యాంగ విద్యార్థులు చాలీచాలని భత్యంతో అవస్థలు పడుతున్నారు. దశాబ్ద కాలంలో ఖర్చులు విపరీతంగా పెరిగాయి. కానీ దివ్యాంగులు చదువుకు అందించే ప్రోత్సాహకంలో మాత్రం ఏ మార్పూ లేదు. ప్రత్యేక అవసరాల పిల్లలు సైతం చదువుకోవాలనే లక్ష్యంతో.. వారు భవిత కేంద్రాలకు వెళ్లడానికి వీలుగా పదేళ్ల క్రితం రవాణా భత్యాలను ప్రవేశపెట్టారు. తరవాత పాఠశాలలకు వెళ్లేందుకు సైతం వీటిని వర్తింపజేశారు. దివ్యాంగ విద్యార్థితోపాటు సహాయకునికి, కదలలేని స్థితిలో ఇంటి వద్ద చదువుకుంటున్న వారికి, అంధులకు నెలకు రూ. 300 చొప్పున రవాణా ఖర్చుగా చెల్లిస్తున్నారు. పదేళ్ల క్రితంతో పోలిస్తే ఇప్పుడు బస్సు, ఆటో ఛార్జీలు గణనీయంగా పెరిగాయి. కానీ దివ్యాంగుల రవాణా భత్యం మాత్రం పెరగడం లేదు.

సహాయకుల తోడుతో పాఠశాలకు వచ్చిన ప్రత్యేక అవసరాల పిల్లలు

జిల్లాలో మొత్తం 3,295 మంది ప్రత్యేక అవసరాల పిల్లలు చదువుకుంటున్నారు. వీరిలో కొందరు జిల్లా వ్యాప్తంగా ఉన్న 24 భవిత కేంద్రాల్లో ఉంటున్నారు. మరి కొందరు పాఠశాలలకు వెళుతున్నారు. రవాణా భత్యం పొందుతున్న వారి సంఖ్య 600 మంది వరకు ఉంది. వీరిలోని సహాయకులకు మినహా మిగతా వారికి బస్సు పాసులు ఉన్నాయి. దివ్యాంగ విద్యార్థుల్లో సగానికి పైగా మారుమూల ప్రాంతాల్లో ఉంటున్నారు. ఈ గ్రామాలకు ఆర్టీసీ బస్సులు రావడం లేదు. వీరంతా రోజూ ఆటోలు, వ్యాన్లలోనే పాఠశాలకు వచ్చి వెళ్లాల్సి వస్తోంది. చక్రాల కుర్చీలపై సహాయకుల తోడుతో రోజూ ఆటోల్లో వెళ్లి రావడానికి చెల్లించక తప్పడం లేదు. ఎంత కాదన్నా సహాయకుడితో కలిపి రానుపోను కలిపి నెలకు రూ.1600 వరకు ఖర్చు అవుతోంది. వీరిద్దరికి వచ్చేది మాత్రం రూ. 600. దీంతో అదనంగా రూ.వెయ్యి వరకు సమకూర్చుకోవాల్సి రావడం కష్టంగా మారుతోందని వీరి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ మొత్తాన్ని పెంచాలని కోరుతూ తల్లిదండ్రులతోపాటు దివ్యాంగుల సంఘం నాయకులు గతంలో పలు మార్లు ప్రభుత్వానికి మొర పెట్టుకున్నా ఫలితం లేకపోతోంది. ప్రస్తుత కూటమి సర్కారు ఈ విషయంలో న్యాయం చేయాలని వీరు కోరుతున్నారు.

ప్రభుత్వమే పరిశీలించాలి

జిల్లాలోని దివ్యాంగులకు అన్నిరకాల భత్యాల సొమ్ము ఏటా పక్కాగా మంజూరవుతోంది. గత ఏడాదే ఈ మొత్తం విడుదల అయింది. చాలా ఏళ్లుగా రూ. 300 చొప్పున చెల్లిస్తున్నారు. ఇతర సంక్షేమ పథకాలు వీరికి అమలవుతున్నాయి. చాలామందికి బస్సు పాసులు ఉన్నందున ఇబ్బంది ఉండదు. ఈ మొత్తం పెంచడం తదితర విషయాలను ప్రభుత్వం పరిశీలించాల్సి ఉంది.

– శకుంతల, జిల్లా సహిత విద్య సమన్వయకర్త, అనకాపల్లి

జాతీయ రహదారికి బీటలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి-అనకాపల్లి మధ్య జాతీయ రహదారి దెబ్బతింది. సక్రమంగా నిర్వహణ లేకపోవడంతో రోడ్డు అధ్వానంగా మారింది. సిమెంట్ రోడ్డు చాలా చోట్ల బీటలు వారింది. మరికొన్ని చోట్ల గోతులు పడింది. ఎలమంచిలి, నర్సింగబిల్లి వద్ద సిమెంట్ రోడ్డు బాగా దెబ్బతింది. కాలువలపై వేసిన పలకలు ప్రమాదకరంగా మారాయి. నర్సింగబల్లి, తాళ్ల పాలెం, బయ్యవరం మధ్య రోడ్డు బీటలు వేశాయి. ఈ కారణంగా వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కార్గిలో ప్రయాణిస్తున్నా ట్రాక్టర్‌పై వెళ్తున్నట్లు రోడ్డు ఉన్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు అదుపు తప్పి దూసుకుపోయే సందర్భాల్లో కాలువలు దెబ్బతింటున్నాయి. వీటికి మరమ్మతులు చేయించడంతో చాలా జాప్యం జరుగుతోంది. కాలువల్లో చెత్త తొలగించలేదు. చాలాచోట్ల అవుట్‌లెట్లు మూసుకుపోయాయి. రోడ్డు పక్కన ఎక్కడ చూసినా చెత్తకుప్పలే కనిపిస్తున్నాయి. బీటలు వారిన జాతీయ రహదారికి మరమ్మతులు చేయించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

ఎలమంచిలి-అనకాపల్లి మధ్య బీటలు వారిన రోడ్డు

పర్యవేక్షణ పెంచుతాం

జాతీయ రహదారిపై బీటలు వారిన రోడ్డును బాగు చేయిస్తాం. కాలువలు చేయిస్తున్నాం. వాహన చోదకులకు ఇబ్బందులు లేకుండా చేస్తాం. నిర్వహణ పనులు సక్రమంగా జరుగుతున్నాయి. పర్యవేక్షణ మరింత పెంచుతాం. – నాగేశ్వరరావు, మేనేజర్, సేఫ్ వే ప్రాజెక్ట్, ఎలమంచిలి

పాఠశాల సముదాయాల కుదింపు

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే

జాతీయ విద్యా విధానంలో భాగంగా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో పాఠశాల సముదాయాల పునర్వవస్థీకరణ కార్యక్రమం చురుగ్గా జరుగుతోంది. జిల్లా స్థాయిలో క్లస్టర్ ప్రాతిపదికన బీఈడీ విద్యార్హతతో రోస్టర్ విధానంలో ఉద్యోగాలు సాధించిన క్లస్టర్ రిజర్వ్ మొబైల్ ఉపాధ్యాయులు (సీఆర్‌ఎంటీ) 2012 నుంచి స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో సీఆర్‌పీలుగా పని చేస్తున్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుడు సెలవు పెడితే వీరితో పాఠశాలను నిర్వహించేలా గత ప్రభుత్వం జీవో నంబరు 65 జారీ చేసింది. సముదాయాల కుదింపు నేపథ్యంలో ఉద్యోగ భద్రతపై వీరిలో ఆందోళన నెలకొంది.

ఏకోపాధ్యాయ పాఠశాలలో బోధన

జిల్లాలో 129 పాఠశాల సముదాయాలు ఉండగా.. 112 మంది సీఆర్‌ఎంటీలు పనిచేస్తున్నారు. ఈ సముదాయాలను 103కు కుదించేందుకు ప్రస్తుతం కసరత్తు జరుగుతోంది. జిల్లా వ్యాప్తంగా ఏకోపాధ్యాయ పాఠశాలలు 409 ఉన్నాయి. అధికంగా అనకాపల్లి మండలంలో 29, గొలుగొండలో 28, కె.కోటపాడులో 25, రోలుగుంటలో 25, వి.మాడుగులలో 25, సబ్బవరంలో 24, చోడవరం మండలంలో 13 ఉన్నాయి. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సెలవు పెడితే వారి స్థానాల్లో డిప్యుటేషన్‌పై వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించడం, మిగతా రోజుల్లో మండల విద్యాశాఖ కార్యాలయాల్లో విధులు నిర్వహించడం చేసేవారు. బోధనతోపాటు బోధనేతర పనులు చేస్తూ కీలకంగా వ్యవహరిస్తున్నారు. పాఠశాల సముదాయాలను 103కు కుదిస్తే.. అదనంగా ఉన్న తొమ్మిది మంది సీఆర్‌ఎంటీల్లో ఎవరిని తొలగిస్తారోనని ఆందోళన చెందుతున్నారు.

ఉద్యోగ భద్రతకు ఢోకా లేదు... పాఠశాల సముదాయాలను కుదించడం వల్ల సీఆర్‌ఎంటీల ఉద్యోగ భద్రతకు ఎటువంటి ఢోకా ఉండదు. ఎప్పటిలాగే వారి విధులు వారు నిర్వహిస్తారు. ప్రభుత్వం నుంచి కొన్ని సూచనలొచ్చాయి. స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేచోట ఎకరా స్థలం, బస్సులు రాకపోకలు సాగించేందుకు మైదానం ఉండాలి. 600 మంది విద్యార్థులకు పైగా కూర్చునేందుకు సరిపడా గదులతోపాటు 35 నుంచి 50 మంది ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించేందుకు వీలుగా ఉండాలి. ఆయా స్థలాలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిక పంపాం.

– ఎం.వెంకటలక్ష్మమ్మ, జిల్లా విద్యాశాఖాధికారిణి

కొత్తతలారివానిపాలెం ప్రభుత్వ స్థలంలో నిర్మాణాన్ని తొలగిస్తున్న వీఆర్‌ఏ

అక్రమ నిర్మాణం తొలగింపు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గొలగాం పంచాయతీ శివారు కొత్త తలారివానిపాలెం సర్వే నంబరు 283లో ప్రభుత్వ కొండపోరంబోకు స్థలంలో అక్రమ నిర్మాణాన్ని ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు తొలగించారు. ఈనెల 25న 'అడిగేవారు లేరు.. అడ్డుకునేవారు లేరు' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. ఆర్.ఐ. రమేశ్, వీఆర్వో సూర్యనారాయణ ఈ నిర్మాణాన్ని పరిశీలించి నివేదిక అందించారు. తహసీల్దార్ శ్రీరామ్మూర్తి ఆదేశాల వీఆర్వో సూర్యనారాయణ, వీఆర్ఏ అర్జున్ అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ సందర్భంగా వీఆర్వో మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని, రెవెన్యూ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

స్పందనకు వందన

APICET-2024 SPOT ADMISSIONS
(for Admission into MCA, MBA)
Spot Admissions will be conducted for the left over/not reported/drop out/cancelled seats. The vacant seats are in I MCA, MBA will be filled by the college as per the guidelines issued by the Chairman, APICET-2024. The eligible candidates who have not taken admission in any college so far can attend institutional SPOT ADMISSIONS from 30-09-2024 to 07-10-2024. Interested candidates are required to meet the Principal office with all original certificates, two passport size photos and two sets of all certificates photocopies. - PRINCIPAL
ADITYA DEGREE & PG COLLEGES
VISAKHAPATNAM
GOPALAPATNAM: 7997836662 | RESAPUVANI PALEM: 7997086668

రెండు గేట్ల నుంచి విడుదలవుతున్న నీరు

2500 క్యూసెక్కుల నీరు విడుదల

దేవరాపల్లి, న్యూస్‌టుడే: రైవాడ జలాశయ నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరడంతో ఆదివారం అత్యవసరంగా రెండు గేట్లను ఎత్తి 2500 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. వరద పోటెత్తడంతో శారదా నది ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. నదీపరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలాశయ డీఈఈ సత్యంనాయుడు, తహసీల్దారు వెంకట లక్ష్మి కోరారు. రైవాడకు ఎగువ నుంచి 2500 క్యూసెక్కులకుపైగా వరద వస్తుండటంతో జలాశయ అధికారులు ఏడో గేటు ఎత్తి తొలుత 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సాయంత్రానికి మరో గేటు ఎత్తారు.

చీడికాడ, న్యూస్‌టుడే: కోనాం జలాశయం నుంచి బొడ్డేరు నదికి ఆదివారం వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఎగువ నుంచి 1100 క్యూసెక్కుల నీరొస్తుండగా.. స్పిల్‌వే, తూముల ద్వారా దిగువకు వదలుతున్నట్లు అధికారులు చెప్పారు. నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక జారీ చేశారు.

మాడుగుల గ్రామీణం: పెద్దేరు జలాశయ నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరువలో ఉందని పర్యవేక్షణాధికారి సుధాకర్‌రెడ్డి చెప్పారు. ఎగువ నుంచి 267 క్యూసెక్కుల నీరు వస్తుండగా.. స్పిల్‌వే గేటు ద్వారా 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణకు అడుగులు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ మహమ్మారి పర్యావరణానికి, జీవజాలానికి తీవ్ర హాని చేస్తోంది. 120 మైక్రాన్ల లోపు సంచులు, ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువుల అమ్మకం, వినియోగంపై రెండేళ్ల కిందట కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. అప్పట్లో నిషేధం అమలుకు అధికారులు కొంత ప్రయత్నం చేసి వదిలేశారు. మళ్లీ మున్సిపల్ అధికారులు నిషేధం అమలుకు మళ్లీ సమాయత్తమవుతున్నారు. నర్సీపట్నంలోని 15 మంది టోకు వ్యాపారులను గుర్తించి కమిషనర్ సురేంద్ర నోటీసులు జారీ చేశారు. నిషేధిత జాబితాలో ఉన్న కప్పులు, ప్లేట్లు, గ్లాసులు, చెంచాలు, కత్తులు, ఫోర్క్‌లు, అలంకరణ కోసం వాడే వస్తువులు, జెండాలు, పుల్లలతోపాటు 120 మైక్రాన్లలోపు సంచులను విక్రయించవద్దని నోటీసుల్లో పేర్కొన్నారు. మూడు రోజులు గడువిస్తూ సోమవారం పట్టణంలోని 150 మంది దుకాణాలు, హోటళ్లు నిర్వాహకులకు నోటీసులు అందజేయనున్నారు. గడువు ముగియగానే ఉల్లంఘనలకు పాల్పడే వారికి జరిమానాలు విధించనున్నారు. అవసరమైతే లైసెన్స్‌లు రద్దు చేస్తామని కమిషనర్ పేర్కొన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

కుమార్తెను చూసొద్దామని ఒకరు.. లిఫ్ట్ అడిగి మరొకరు!

అప్పలస్వామి, రాజుబాబు (పాతచిత్రాలు)

- కారు, బైక్ ఢీ.. ఇద్దరి దుర్మరణం
- రావణాపల్లిలో ప్రమాదం

కొయ్యూరు, న్యూస్‌టుడే: పాఠశాలలో చదువుతున్న కుమార్తెను చూసొద్దామని బైక్‌పై వెళ్తున్న వ్యక్తి, లిఫ్ట్ అడిగి అదే ద్విచక్రవాహనం ఎక్కిన మరొకరిని రోడ్డు ప్రమాదం పొట్టన పెట్టుకుంది. మరో రెండు నిమిషాల్లో గమ్యం చేరేలోపే మృత్యువు కబళించింది. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం రావణాపల్లి సమీపంలో ఆదివారం ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన అంబటి అప్పలస్వామి (38) అలియాస్ అప్పన్న.. రావణాపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న తన కుమార్తె రేష్మను చూడటానికి బైక్‌పై బయలుదేరారు. మార్గమధ్యలో కాకరపాడు వద్ద అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం చీడిగుమ్మల పంచాయతీ ఎరకంపేట గ్రామానికి చెందిన యాదగిరి రాజుబాబు (60) లిఫ్ట్ అడిగి బైక్‌పై ఎక్కారు. రావణాపల్లి సమీపంలో 516-ఈ జాతీయ రహదారిపై కృష్ణదేవిపేట నుంచి అతివేగంగా రాంగ్ రూట్‌లో వచ్చిన కారు వీరిని ఢీకొంది. కారు ఢీకొట్టిన వేగానికి రాజుబాబు జాతీయ రహదారికి కొంతదూరంలోని జీడిమామిడితోటలో ఎగిరిపడ్డారు. ఆసుపత్రికి తరలించేలోపు ఆయన మృతిచెందారు. తీవ్ర గాయాలైన అప్పన్న, కారులో ఉన్న కె.నాగేశ్వరరావులను 108 అంబులెన్స్‌లో కృష్ణదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పన్నకు ప్రథమ చికిత్స అందించిన అనంతరం నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. కారులో ఉన్న జ్యోతికి స్వల్ప గాయాలయ్యాయి. కారు డ్రైవర్‌ను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు సమాచారం. ఈ సంఘటనపై కొయ్యూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంలో మృతిచెందిన అప్పన్నకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

ఘటనా స్థలంలోని దృశ్యం

అమృతమూర్తికి అశ్రునివాళి

మనిషి అంతా మంచితనం..
మనసంతా మమతల మాధుర్యం..
ఎడతెగని వాత్సల్యం..
మా ఉనికి, ఊపిరి మీరే..
మా ప్రగతి, ప్రేరణ మీరే..
మానుండి మీరు భౌతికంగా
దూరమైన మీ మధుర జ్ఞాపకాలు
మరువలేము.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ...
భర్త: డా॥ ఆలా వెంకటేశ్వరరావు
M.S Gen. Surgeon
మరియు కుటుంబ సభ్యులు
పెద్దకర్మ:
తేది. 30-09-2024
సోమవారం అనకాపల్లి పూడిమడకలో గల మా స్వగృహమునందు జరుగును.
కీ॥శే॥ ఆలా రమాదేవి గారు
B.Sc., MBBS
శ్రీవెంకటేశ్వర హాస్పటల్, అనకాపల్లి
జననం: 01-02-1958 మరణం: 18-09-2024

(c) eenadu

ఈనాడు, విశాఖపట్నం

గత ప్రభుత్వ హయాంలో విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) ఆధ్వర్యంలో జరిగిన అనేక పనుల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయి. టెండర్ల ద్వారా పనులు అప్పగించినట్లు దస్త్రాల్లో చూపించినా క్షేత్రస్థాయిలో వాటిని చేసేది మాత్రం వేరొకరు ఉంటున్నారు.

కొందరు గుత్తేదారులను దారిలోకి తీసుకొని వారి ద్వారా తమకు తెలిసిన వ్యక్తులతో పనులు చేసుకునేలా వీఎంఆర్‌డీఏలో పలువురు మంత్రాంగం నడుపుతున్నారు. బిల్లుల చెల్లింపు తర్వాత భారీగా కమీషన్లు కొట్టేశారన్న ఆరోపణలున్నాయి. వీటన్నింటి మీద కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరపాలని పలువురు డిమాండు చేస్తున్నారు.

టెండరు పాడేదొకరు.. పనులు చేసేదొకరు!

- చాలా పనుల్లో అదే మంత్రాంగం
- వీఎంఆర్‌డీఏ పనుల్లో అవకతవకలు

గతంలో వీఎంఆర్‌డీఏ అధికారులు జి-20 పేరుతో కైలాసగిరి మీద అనేక పనులు చేపట్టారు. శివపార్వతుల విగ్రహాల నవీకరణ, ప్రవేశ ద్వారానికి రంగులు అద్దడం, వీక్షణ ప్రదేశాల అభివృద్ధి, తొట్లకొండ వద్ద కొత్త అందాల ఏర్పాటు, వీఎంఆర్‌డీఏ పార్క్‌లో పునరుద్ధరణ పనులకు రూ.10 కోట్లు వెచ్చించారు. జి-20 పేరుతో పూర్తిస్థాయి కసరత్తు లేకుండా హడావిడిగా చేశారు. కొన్ని పనులను ఇతర వ్యక్తులతో కొంత డబ్బులకు మాట్లాడుకొని చేయించేశారు. పేరుకు మాత్రం అధికారికంగా టెండర్లు పిలిచినట్లు దస్త్రాల్లో పేర్కొన్నారు. ఇందులో ప్రవేశ ద్వారం, మరికొన్ని ఇతరులతో చేయించారు.

- తెన్నేటి పార్క్ అభివృద్ధికి ధారాళంగా నిధులు ఖర్చు చేశారు. ఈ టెండరు పాడిన గుత్తేదారు ఒకరైతే అందులో చాలా పనులు ఇతర వ్యక్తులతో చేయించినట్లు ఆరోపణలున్నాయి. ఇందులో పార్క్ ప్రవేశ ద్వారం, బల్లల ఏర్పాటు ఇతర పునరుద్ధరణ పనుల్లో అవకతవకలు జరిగాయి. వాస్తవానికి ఇక్కడ కొండను తవ్వి మరీ కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం పార్కింగ్ స్థలం విస్తరించేశారు.
- కేజీహెచ్‌లో ప్రవేశ ద్వారాలు, కొన్ని సుందరీకరణ పనులు వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ పనుల్లోనూ అలానే చేశారు.
- కలెక్టరేటు భవనంలో, కలెక్టరు బంగ్లాలో మినీ థియేటర్ కోసం లెక్కకు మించి చేసిన ఖర్చులో అక్రమాలు జరిగాయన్న విమర్శలున్నాయి. ● ఒక సెంటు లేఅవుట్లలో భీమిలిలో చేయని పనులకు చేసినట్లు పనులు నమోదు చేయడం, కొన్ని చోట్ల చేసిన పనులు నాసిరకంగా ఉండడంతో వర్షాలకు కొట్టుకుపోవడం జరిగింది.

ఇలా..

ముందుగా నిర్ణయించుకున్న పనులకు అధికారికంగా టెండర్లు పిలుస్తారు. వాటిని అర్హులైన వ్యక్తులు దక్కించుకుంటారు. ఆ పనులు చేసే వ్యక్తులు ఉన్నారు, వాటిని అప్పగించాలని ముందే గుత్తేదారుతో మాట్లాడుకుంటారు. వారితో ఉన్న సాన్నిహిత్యంతో అప్పగించేస్తారు. ఇక్కడ కొందరు అధికారులే గుత్తేదారుల అవతారం ఎత్తుతున్నారన్న ఆరోపణలున్నాయి.

గతంలో చేపట్టిన పనుల్లో కొన్ని..

చేసిన పని	ఖర్చు చేసిన నిధులు (రూ. లక్షలు)
తెన్నేటిపార్క్ అభివృద్ధి	85
దేవరాపల్లిలో పార్క్	50
జి-20 పనులు	1000
హెల్త్ ఎరీనా అభివృద్ధి	34.50
వాంబే పార్క్	32.25
కొండకర్లఆవ నిర్మాణాలు	22
కేజీహెచ్‌లో పనులు	15

ఎక్సైజ్ సీఐల నియామకం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అనకాపల్లి జిల్లాకు సంబంధించి వై.లక్ష్మణ్‌నాయుడు (అనకాపల్లి), కె.వి.పాపునాయుడు (చోడవరం), సీహెచ్‌వీ ప్రసాద్ (మాడుగుల), కె.సునీల్‌కుమార్ (నర్సీపట్నం), పి.తేజో వెంకటకుమార్ (ఎలమంచిలి), జి.శ్రీనివాసులు (పాయకరావుపేట), డి.అనిల్‌కుమార్ (సబ్బవరం), పి.మురళీధర్ (గొలుగొండ)ను నియమించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబంధించి టీపీఎస్‌ఎన్ ఆచార్య (పాడేరు), ఎ.సంతోష్ (అరకు), జె.కూర్మారావు (చింతపల్లి)ను నియమించారు.

రైతుల ప్రోత్సాహానికి ప్రత్యేక చొరవ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: రైతులను ప్రోత్సహించేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు అన్నారు. అనకాపల్లిలో రెండురోజులుగా నిర్వహిస్తున్న రైతు ఉత్పత్తిదారుల ప్రదర్శనను ఆదివారం ఆయన పరిశీలించారు. బుద్ధను నిర్వాహకులు సత్కరించారు. భారతీయ కిసాన్ సంఘ్ ప్రధాన కార్యదర్శి జలగం కుమారస్వామి, నరసింహాచార్యులు పాల్గొన్నారు.

కళాశాలలో విద్యార్థులు

ఎలా చదువుతున్నారు.. ఏం చేస్తున్నారు?

ఎలమంచిలి, న్యూస్‌టుడే

ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచి ఉత్తీర్ణత సాధించడానికి కూటమి ప్రభుత్వం కొత్తగా కళాశాలల్లో విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డుల విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విద్యా సంవత్సరం నుంచి దీన్ని అమలు చేయడానికి ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లాలో 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి. వీటిలో 6,725 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఎలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం 351 మంది, ద్వితీయ సంవత్సరం 413 మంది ఉన్నారు. ఏటా కార్పొరేట్ కళాశాలల్లో ఉత్తీర్ణతా శాతం ఎక్కువగా ఉంటోంది. ప్రభుత్వ కళాశాలల్లో మాత్రం 30 నుంచి 40 శాతం మించడంలేదు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలలను తీర్చిదిద్దాలని కూటమి ప్రభుత్వం కొత్త విధానాలను ప్రవేశపెట్టింది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రోగ్రెస్ కార్డుల విధానం అమల్లో ఉండేది. జగన్ ప్రభుత్వం వచ్చాక అవసరం లేని పనులు పెంచి దీనికి మంగళం పాడారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో ఈ విధానం అమలు చేస్తున్నారు. విద్యార్థుల హాజరుతో పాటు వారు అంతర్గత పరీక్షల్లో సాధించిన మార్కుల వివరాలు ఈ కార్డుల్లో నమోదు చేసి తల్లిదండ్రులకు వీటిని చూపించి వారితో సంతకాలు చేయించి కళాశాలకు తెచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంటర్‌లో నెలకు ఒకటి చొప్పున నాలుగు యూనిట్ టెస్ట్‌లు, ఒక త్రైమాసిక, ఒక అర్ధ సంవత్సర పరీక్షలతో పాటు ప్రీఫైనల్ రెండు పరీక్షలు నిర్వహిస్తారు. ఇలా ఏడాదిలో ఎనిమిది పరీక్షలు జరుగుతాయి. వీటి ఫలితాలు ఈ కార్డుల్లో నమోదు చేస్తారు. ఇలా చేయడం వల్ల వెనుకబడిన విద్యార్థుల వివరాలు ఇటు కళాశాల అధ్యాపకులకు అటు విద్యార్థుల తల్లిదండ్రులకు ముందుగానే తెలుస్తుంది. ఈ పరిస్థితుల్లో వీరిని బాగా చదివించేందుకు చర్యలు తీసుకోడానికి వీలుంది. ఇలా చేయడం వల్ల ఉత్తీర్ణతా శాతం పెరుగుతుంది. వృత్తి విద్యా కోర్సులు చదివే విద్యార్థులకు తెల్ల రంగు, జనరల్‌లో ప్రథమ సంవత్సరం చదివే వారికి లేత పసుపు రంగు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు లేత నీలం రంగుల్లో ఈ కార్డులు ముద్రిస్తారు. విద్యార్థులు నెలలో ఎన్నిరోజులు కళాశాలకు వచ్చారనే వివరాలు కూడా ఇందులో పొందుపరుస్తారు. విద్యార్థులు సక్రమంగా కళాశాలకు వెళ్తున్నారా లేదా అన్నది విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం తెలుస్తుంది.

కళాశాలలో తయారు చేసిన ప్రోగ్రెస్ కార్డు నమూనా

నమూనాలు తయారు చేశాం

ప్రోగ్రెస్ కార్డుల నమూనాలు తయారు చేశాం. వీటిని ముద్రణకు పంపుతున్నాం. రాగానే ఈ ఏడాది నుంచి ప్రారంభిస్తాం. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానం వల్ల విద్యార్థులు ఎలా చదువుతున్నారనేది తల్లిదండ్రులకు తెలుస్తుంది. విద్యార్థుల తల్లిదండ్రులతో రెండు నెలలకు ఒకసారి కళాశాలలో సమావేశాలు నిర్వహిస్తాం. – విజయ్‌కుమార్, ప్రిన్సిపల్, ఎలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల

రాష్ట్రస్థాయి పోటీల్లో అనకాపల్లి న్యాయవాదుల ప్రతిభ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో అనకాపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు ప్రతిభ చూపారు. ఈనెల 28, 29 తేదీల్లో జరిగిన షటిల్ పోటీల్లో న్యాయవాది రోమాల అప్పల నాయుడు రన్నర్‌గా నిలిచారు. క్యారమ్స్‌లో ఒమ్మి గంగాధర్, అడారి కుమారస్వామి, శరత్ ప్రతిభ చూపారు. వీరిని అనకాపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.జె.వి.ఎన్.కుమార్, కార్యదర్శి దుర్గారావు అభినందించారు.

బహుమతులు అందుకుంటున్న న్యాయవాదులు

ఉప ఉత్పత్తులతోనే లాభాలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: పంట కోత అనంతరం రైతులు ఎక్కువగా నష్టపోతున్నారని పరిశోధన ఉప సంచాలకులు డాక్టర్ సీహెచ్.ముకుందరావు తెలిపారు. స్థానిక పరిశోధన కేంద్రం ఆవరణలో ఆదివారం ఆహార నష్ట నివారణ అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన పలువురు మహిళా రైతులు దీనిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. వ్యవసాయ ఉప ఉత్పత్తుల స్టాల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా అమ్మడం వల్ల రైతులకు పెద్దగా లాభాలు రావన్నారు. ఉప ఉత్పత్తులుగా తయారీ చేసి అమ్మకాలు చేయాలని తెలిపారు. ఇందుకు అవసరమైన చిన్నచిన్న యంత్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పరిజ్ఞాన విభాగం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ పీవీకే జగన్నాథరావు, రమణమూర్తి, పి.శ్రీదేవి, రాజ్‌కుమార్, ఫుడ్ ఇన్‌స్పెక్టరు రవికుమార్ మాట్లాడారు.

ఉప ఉత్పత్తుల స్టాల్‌ను ప్రారంభిస్తున్న ముకుందరావు

నడిసంద్రంలో బోటు దగ్ధం

ప్రాణాలతో బయటపడిన ఏడుగురు మత్స్యకారులు

అమ్మతాపురం, న్యూస్‌టుడే: కుటుంబ పోషణ కోసం గంగమ్మను నమ్ముకొని చేపల వేటకు వెళ్లారు.. కళ్ల ముందు ప్రయాణం చేస్తున్న బోటు నుంచి ఎగిసిపడుతున్న మంటలతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని సముద్రంలోకి దూకేశారు. ఇదీ చేపల వేట కోసం సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులకు ఎదురైన భయంకరమైన పరిస్థితి. తరవాత మరో పడవ కనిపించడంతో ప్రాణాలతో బయటపడ్డారు. దీనికి సంబంధించి పూడిమడక మెరైన్ సీఐ సింహాద్రినాయుడు కథనం ప్రకారం.. విశాఖపట్నానికి చెందిన బెడే సూర్యనారాయణకు చెందిన జెమిని బోటులో గరికిన యల్లాజీ, చలపల్లి నల్లోడు, రాగతి యర్రయ్య, పోలిపోలు వీరాస్వామి, గనగళ్ల రాము, గిరికిన యల్లాజీ, బర్రి ధనరాజు రోజూ మాదిరిగానే ఆదివారం విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి చేపలవేటకు బయల్దేరారు. విశాఖ సమీపంలో కొంతసేపు వేట సాగించి తరవాత పూడిమడకకు ఎనిమిది నాటికల్ మైళ్ల దూరంలో చేపలవేట సాగిస్తున్నారు. బోటులో ఉన్న గ్యాస్ స్టవ్‌పై వంట చేస్తుండగా మంటలు చెలరేగి ఇంజిన్‌కు, పడవలకు, తీసుకెళ్లిన డీజిల్‌కు క్షణాల్లో వ్యాపించాయి. బోటుకు అంటుకున్న మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తుండగా సముద్రపు గాలితో మంటలు మరింత ఎగిసిపడ్డాయి. లైఫ్ జాకెట్లు, నీటిలో తేలే పరికరాలు లేకపోయినా ధైర్యంతో సముద్రంలోకి దూకారు. కొంత దూరం ఈత కొడుతూ తీరంవైపు రావడానికి ప్రయత్నించారు. అలసిపోయి ప్రాణాలమీద ఆశ వదులుకున్న సమయంలో మరోబోటు కనిపించడంతో కేకలు వేసి వారి సాయం కోరారు. పగటి సమయంలో ఈ ప్రమాదం జరగడంతో వీరు నీటిలోకి దూకినా మరొకరు రక్షించడానికి వీలు కలిగింది. ప్రాణాలతో బయటపడతామని అనుకోలేదని మత్స్యకారులు మెరైన్ పోలీసులకు వివరించారు. పూడిమడక తీరానికి చేరుకొని అక్కడ నుంచి విశాఖపట్నానికి వెళ్లారు. ఈ ప్రమాదంలో బోటు మొత్తం కాలిపోయి మునిగిపోయిందని మత్స్యకారులు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకొని సాయం అందించాలని కోరారు.

ప్రాణాలతో బయటపడిన మత్స్యకారులు

సముద్రంలో కాలిపోతున్న బోటు

క్రీడా పోటీల విజేతలు వీరే..

కె.కోటపాడు, న్యూస్‌టుడే: మాడుగుల నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో నాలుగు మండలాలకు చెందిన క్రీడాకారులు సత్తా చాటారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, యోగా, రన్నింగ్, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్, జావెలిన్‌త్రోలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. బాలికల విభాగంలో అండరు-14 ఖోఖోలో చీడికాడ, కె.కోటపాడు జట్లు, కబడ్డీలో మాడుగుల, దేవరాపల్లి జట్లు, వాలీబాల్‌లో దేవరాపల్లి, మాడుగుల జట్లు మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. షటిల్ బ్యాడ్మింటన్‌లో మాడుగుల విన్నర్‌గా, చీడికాడ రన్నరప్‌గా ఉన్నాయి. చెస్‌లో చీడికాడ ప్రథమ, కె.కోటపాడు ద్వితీయ స్థానాలు దక్కించుకున్నాయి. అండరు-17 విభాగంలో ఖోఖోలో మాడుగుల, కె.కోటపాడు, కబడ్డీలో దేవరాపల్లి, చీడికాడ, వాలీబాల్‌లో చీడికాడ, కె.కోటపాడు, బ్యాడ్మింటన్‌లో చీడికాడ, మాడుగుల, చెస్‌లో దేవరాపల్లి, కె.కోటపాడు జట్లు మొదటి రెండు స్థానాల్లో విజయం సాధించాయి. నన్నయ వర్సిటీ విశ్రాంత ఉపకులపతి ముద్రు ముత్యాలనాయుడు, సర్పంచి డాడి ఎరుకునాయుడు విజేతలకు జ్ఞాపికలు అందజేశారు.

విజేతలతో విశ్రాంత ఉపకులపతి ముత్యాలనాయుడు, సర్పంచి ఎరుకునాయుడు

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

Car for sale. XUV 500 Silver Colour 2014 Good Condition, New Tyres. Final Price: 4L. Contact: 9951166745, 8905890542.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్ / ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

CYAN గోల్డ్‌లోన్స్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి గ్రాముకు 5000/- లోన్ ఇవ్వబడును / మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9700047444.

ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులో తనఖా ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును మిగిలిన డబ్బు తక్షణమే ఇవ్వబడును. Spot Cash. ✆ 7075086333.

REAL ESTATE

HOUSE FOR SALE

MADHURAWADA

2 BHK house in Ayodhya Nagar Madhurawada for sale. Genuine Buyers only. Contact: 7981390086.

PLOT FOR SALE

GENERAL

వైజాగ్ సువర్ణభూమి వారి అనకాపల్లి, శొంఠ్యాం, భోగాపురం లేఅవుట్‌లలో సువర్ణభూమి కంపెనీవారు ఆపబడిన ప్లాట్లు డైరెక్ట్ సేల్‌కు 90% లోన్ సౌకర్యంతో కలవు. నో ఏజెంట్స్. ఫోన్: 9966953456.

JOBS

Opportunity Part/ Full Time most trusted and leading Company * Retd./ VRS * Senior Citizens * Tax Consultants * Insurance * Education Sectors * Housewives. Ph: 9966883038.

Wanted Staff Nurse, GNMs. Min - 3 Years experience Salary - 15K Good knowledge ICU Care, Near Kailasagiri, Vizag. ✆ 7799600500.

Landmark Hotel: Requires Senior Accountant Experience must & Housekeeping Boys. Contact: 8125444189.

Walk-In-Interview. Company has Successfully Completed 3 Decades and Requires the below Positions in our Vizag Branch. 1. Chief Manager: M/F 2. Administrative Officer : M/F, Part Time Jobs and W.F.H. Jobs Only for Female. Qlf: For Posts 1 and 2 Retired or about to Retire from State/ Central, Age: 30yrs. & above with any Degree and Min. 1yr. Exp. in Any Sector Monthly Package between Rs. 60,000/- to 1,20,000/ P.M. above Positions to be Decided at The time of Interview on : 30 Sep & 1st & 2nd Oct. Ph: 9346330017.

మా వైజాగ్ బ్రాంచ్ నందు పని చేయుటకు 1) సూపర్‌వైజర్లు 2) వర్కర్లు కావలెను. పూర్తి దరఖాస్తుతో సంప్రదించండి. ఇండియన్ పెస్ట్ కంట్రోల్, 1st ఫ్లోర్, బారత్ పెట్రోల్ బంక్ ఎదుట, మద్దెలపాలెం, వైజాగ్. సెల్: 83670 33999.

తక్కువ ధరలో భోగాపురం / అనందపురం / ఏనాడలో VMRDA అప్రూవ్డ్ Plots Close To ఫైవే. బ్యాంక్‌లోన్ / స్కూల్ రిజిస్ట్రేషన్‌తో పర్ సేల్. ✆ 9700188449.

దసరా బోనంజ. వేపగుంటకి 5km దూరంలో పెదగాడి, పినగాడీలో 97 గు , W/F 10,999/-& 240 గు ప్లాట్ కొంటే 120 గుఫ్రీ (గజం 15,999/-). Ph:9398080750.

ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన ఆయాలు కావలెను. Day 8-8, 12 వేలు, రాత్రి 8-8, 10 వేలు జీతం. క్లైరాగిరి దగ్గర, వైజాగ్. సెల్: 7093185792.

హరికృష్ణ హోండేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28899, 96406 48899.

Address Health Hiring MBBS, BAMS, BHMS, Dentist and Nurses for a School Health Check Camp in Vizag. Immediate Joining. Whatsapp/ Call: 9591990945/43

హాస్పిటల్ సిబ్బంది: విశా సీతమ్మధారలో ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు హాస్పిటల్ సిబ్బంది M/F. ఫి 16,000/- 26 రోజు డ్యూ. 12 గు. మ 45 సంలోపు. 9959925735, 7893197794, 6303364553.

త్రివేణి హోండేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 18 K. ✆ 85209 80099, 86208 74499.

ప్రముఖ హైస్కూల్ కుపెనేవండు పనిచేయుటకు 2 సం॥ అనుభవజ్ఞులైన ఫీమేల్ ఎక్కామ్‌బోస్ కావలెను. అర్హత: 10th Above, ఆకర్షణీయమైన జీతం మరియు ఇన్సెంటివ్ ఇవ్వబడును. ✆ 8977313538, 8367797970.

Job Vacancies (Only for Ladies) ప్రముఖ కార్పొరేట్ సంస్థ నందు తాత్కలంగా ప్రారంభించబోవు సెంట్రల్ ఆఫీసునందు పనిచేయుటకు డిగ్రీవ సిబ్బంది కావలెను. * Office Mangers: 2 ఖాళీలు 35సం॥ పైబడి, డిగ్రీతో 5సం॥ ఉద్యోగ అనుభవం కలిగినవారు అర్హులు * Relationship Managers: 6 ఖాళీలు, 30సం॥ పైబడి ఏ ఉద్యోగ అనుభవంలేని గృహిణులకు సువర్ణావకాశం. సెలెక్ట్ కాబడినవారికి ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగంనకు తీసుకొనబడును. స్వయం డిపాజిట్ కలిగిన చిరువ్యాపారులు కూడా అర్హులే. ఆదాయం సంవత్సరానికి 5 నుండి 7లక్షలు సంపాదించుకునే అవకాశం. ఇంటర్వ్యూ తేదీలు: 30th - Sep & 1st - Oct. పూర్తి బయోడేటాతో హాజరు కాగలరు. Cont: G. సునీత Ph: 7330811149.

MARKETING/ SALES

Require Sales Exe (Male & Female) for Leading Boardband Company to Work in Vizag with 1 Year Exp. Sal+Inc. Freshers can also apply. ✆ 9959098566.

FACULTY/ TEACHERS

Wanted Teachers for Pre Primary & Primary Classes Experience is must. Contact Female immediately Kurmannapalem / Gajuwaka ✆ 8074051881.

ACCOUNTING

Wanted Tally operator, Qualif: Tally certificate, Salary 13000/-, Exp: 0-2 years. Call: 9866048888.

SECURITY GUARDS

విశా సీతమ్మధార ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డు M/F కావలెను. ఫీ 16,500/- 26 రోజు డ్యూటీ 12 గం॥ మ 15 సంలోపు. 10th ఫాస్. 9959925735, 7893197794, 6303364553.

సెక్యూరిటీగార్డులు, ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. జీతం: 15-20 వేలు, Qlf: 10th RSR ఆర్మీ కోర్డ నుంచి జగదాంబ రోడ్డులో. ఓన్లీ మేల్ షోరూమ్‌కై. 3rd ఫ్లోర్, వైజాగ్. Ct: 7306582829.

Receptionist and Waiter Jobs at Hotel Winsar Park, Opp. KGH, Vizag. బాయ్స్ & గర్ల్స్ కావలెను. Interview at 10 am all days : బాయ్స్‌కు వసతి భోజనం M: 9849583863.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వరద బాధితులకు ఆపన్నహస్తం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: గాజువాక సమీపంలోని వెంపల్లినగర్‌కు చెందిన సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధి గల్లా శంకరరావు ఆధ్వర్యంలో అనంతగిరి మండలం జీనబాడు శివారు మాకనాపల్లికి చెందిన 27 కుటుంబాలకు నెలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరకులు ఆదివారం అందజేశారు. ఆ గ్రామానికి వాహనాలు వెళ్లేందుకు దారి లేకపోవడంతో వాలాబు వరకు బాధితులను రమ్మని అక్కడ అందజేశారు. లెక్కల సత్యనారాయణ, వేచలపు రామానాయుడు, వెంకటేశ్వర్లు, రామారావు, సత్యనారాయణ, వెంకటరమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రాయశ్చిత్త దీక్ష

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: హిందువులను, క్రైస్తవులను మోగిస్తున్న ఘనుడు వై.ఎస్.జగన్ అని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మండిపడ్డారు. అచ్యుతాపురంలో ఆయన మూడురోజులుగా నిర్వహిస్తున్న ప్రాయశ్చిత్త దీక్ష ఆదివారంతో ముగిసింది. ముగింపు రోజున వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. నియోజకవర్గ నలుమూలల నుంచి నాయకులు, ప్రజలు భారీగా హాజరై పూజలు చేశారు. మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, జిల్లా పరిషత్తు మాజీ ఛైర్‌పర్సన్ లాలం భవానీ, జనసేన ఉత్తరాంధ్ర కన్వీనర్ సుందరపు సతీష్‌కుమార్, తెదేపా రాష్ట్ర కార్యదర్శులు రాజాన రమేష్‌కుమార్, దూళి రంగనాయకులు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డ్రీమ్స్ నాయుడు ఈ పూజల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం 5 వేల మందికి ఆలయం వద్ద అన్నసమారాధన ఏర్పాటు చేశారు. నాయకులు బైలపూడి రాందాసు, జనపరెడ్డి శ్రీనివాసరావు, జనపరెడ్డి నర్సింగరావు, మేరుగు బాపునాయుడు, పతివాడ చిన్నయ్యనాయుడు, కరెడ్ల ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

హోమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుందరపు, కూటమి నాయకులు

దీక్షలో పాల్గొన్న చలపతిరావు, లాలం భవానీ, ఇతర నేతలు

వైద్య విద్యను ప్రైవేటీకరించొద్దు

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: వైద్యవిద్యను ప్రైవేటీకరించే చర్యలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.జాన్సన్ బాబు, కె.శివారెడ్డి కోరారు. అనకాపల్లిలో ఆదివారం జరిగిన సమాఖ్య జిల్లా మహాసభ రెండోరోజు సదస్సులో వారు ప్రసంగించారు. వసతి గృహాల సమస్యలను గాలికి విడిచి పెడుతున్న కారణంగా పేదలు విద్యకు దూరం అవుతున్నారన్నారు. ప్రభుత్వ రంగంలో విద్యను నిర్వీర్యం చేసి ప్రైవేటు విద్యా సంస్థలకు మేలు చేసే చర్యలు సరికాదన్నారు. విద్యార్థులంతా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు బాబ్జీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాలేపల్లి వెంకటరమణ, రాజాన దొరబాబు, రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్, నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో జిల్లా కమిటీ అధ్యక్షులుగా బి.బాబ్జీ, జి.ఫణీంద్రకుమార్‌తో పాటు 31 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

మూడు దశాబ్దాలకు ఆత్మీయ సమ్మేళనం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: వేచలం జడ్పీ పాఠశాల 1994-95 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మూడు దశాబ్దాల తర్వాత ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు గుర్తించేందుకు కొంత సమయం తీసుకున్నా.. నాటి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు బోనెల నాగరాజు, నౌడు అప్పారావు పాఠశాల వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మధ్యాహ్న భోజనాల అనంతరం నాటి గురువులను సత్కరించారు. సీఐ తాతబాబు, కిషోర్, వేమన, రామకృష్ణ, రాంబాబు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశమైన పూర్వ విద్యార్థులు

ఒంటరితనం భరించలేక ఆత్మహత్య

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఒంటరితనం భరించలేక పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణ ఎస్సై సంతోష్‌కుమార్ కథనం ప్రకారం.. ప్రకాశం జిల

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా, రామచంద్ర, పర్తిసాయి, సత్యనారాయణ స్క్రీన్1, వెంకటేశ్వర: **దేవర**
శ్రీ సత్య: **జెంటిల్‌మేన్**
సత్యనారాయణ స్క్రీన్2: **మత్తు వదలరా**
షిర్డిసాయి: **సత్యం సుందరం**
అచ్యుతాపురం, న్యూస్‌టుడే: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1లో **సత్యం సుందరం,** స్క్రీన్-2లో **దేవర**

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఎన్.రాయవరం, న్యూస్‌టుడే: కొరుప్రోలు సెక్షన్ పరిధిలోని పలు గ్రామాలకు సోమవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. వమ్మవరం, పెదఉప్పలం గ్రామాలకు ఉదయం 11 నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు, గెడ్డపాలెం వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లకు సాయంత్రం నాలుగు నుంచి అయిదు గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

పొంగి ప్రవహిస్తున్న నదులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి నియోజకవర్గంలోని శారదా నది ఆదివారం పొంగి ప్రవహించింది. రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడంతో కొత్తూరు వద్ద మేజర్ శారదా, నారాయణపురం, సోమలింగపాలెం వద్ద మైనర్ శారదా ఉద్ధృతంగా ప్రవహించాయి. నదీ పరీవాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వరద గట్లు బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

మేజర్ శారదా నది ఉరకలు

డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేలా!

మెప్మా అర్బన్ మార్కెట్‌కు ఆదరణ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన డ్వాక్రా సంఘాల వ్యాపారాలకు చేయూత ఇచ్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా డ్వాక్రా మహిళల వ్యాపారాలను ప్రోత్సహించేలా మెప్మా అర్బన్ మార్కెట్లను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నెలలో రెండు రోజుల పాటు ఈ సంఘాల మహిళలు తయారుచేసే వస్తువులను రద్దీ ప్రాంతాల్లో స్టాళ్లను ఏర్పాటుచేసి అమ్మకాలు చేస్తారు. ఆదివారం అనకాపల్లిలోని గవరపాలెం సంతబయలు వద్ద తొలిసారిగా 16 స్టాళ్లను ఏర్పాటుచేశారు. డ్వాక్రా మహిళలు తయారుచేసిన వివిధ రకాల వస్తువులను అమ్మకాలు చేశారు. వీటికి మంచి ఆదరణ లభించింది.

అనకాపల్లిలో స్టాల్ వద్ద కొనుగోలుదారుల సందడి

అనకాపల్లి పట్టణంలో 1682 డ్వాక్రా సంఘాలు ఉన్నాయి. వీటిలో 16,830 మంది సభ్యులుగా ఉన్నారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకుని స్వయం ఉపాధి పొందుతున్న మహిళలు అధిక సంఖ్యలోనే ఉన్నారు. కులవృత్తులతో వస్తువులు తయారు చేసేవారు, పిండి వంటలు, చిరుధాన్యాలు, వస్త్ర వ్యాపారం చేస్తూ జీవనోపాధి పొందే మహిళలు ఉన్నారు. వీరందరికీ అమ్మకాలను పెంచడంతో పాటు వ్యాపారవేత్తలుగా చేయాలన్నదు లక్ష్యం.

దళారుల బెడదకు చెల్లు

బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని చిరు వ్యాపారాలు చేసే మహిళలు ఎంతో మంది ఉన్నారు. వారికి మార్కెటింగ్ చేయడం రావడం లేదు. దళారులకు లాభాలు వేసుకుని అమ్మకాలు చేస్తున్నారు. మహిళలే నేరుగా అమ్మకాలు చేసేలా ఏర్పాటు చేస్తున్న స్టాళ్ల వ్యాపార వివృద్ధికి దోహదపడతాయి.
– పి.మోహనమాధవి, అనకాపల్లి

చేతివృత్తుల వారికీ సహకారం

చేతివృత్తుల వారు తయారుచేసే వస్తువులను అమ్మకాలు చేసుకోడానికి ఈ స్టాళ్ల ఉపయోగపడతాయి. అనకాపల్లిలో తొలిసారిగా ఏర్పాటుచేసి మెప్మా అర్బన్ మార్కెట్‌లో ఈ అమ్మకాలు జోరుగా సాగాయి. దీనివల్ల డ్వాక్రా మహిళలకు ప్రయోజనం చేకూరుతుంది.
– రొట్ట లక్ష్మి, అనకాపల్లి

ఆర్థికంగా చేయూత

నెలలో రెండు రోజుల పాటు మెప్మా అర్బన్ మార్కెట్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అనకాపల్లిలో వీటికి మంచి స్పందన వచ్చింది. డ్వాక్రా మహిళలకు ఆర్థికంగా చేయూత ఇచ్చేలా వ్యాపారాలను ప్రోత్సహించేలా ప్రభుత్వం చొరవ చూపుతోంది. వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నాం.
– రజని, యూసీడీ టీపీఆర్‌పీ

నాట్యమయూరాలు... అక్కాచెల్లెళ్లు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: 'ముదితల్ నేర్వగరానె విద్యగలదె..ముద్దార నేర్పించినన్' అన్న పెద్దల మాటను అక్షరాల రుజువు చేస్తున్నారు పేటకు చెందిన అక్కాచెల్లెళ్లు వామాల హేమవైష్ణవి, భవజ్ఞతులసి. రెండేళ్ల నుంచి నృత్యంలో సత్తా చాటుతున్నారు. వైష్ణవి తొమ్మిదో తరగతి, తులసి ఏడో తరగతి చదువుతున్నారు. చదువులో ముందంజలో ఉండే వీరికి నాట్యంపై ఉన్న ఆసక్తి తల్లిదండ్రులు గుర్తించారు. చదువుతో పాటు కళల్లోనూ రాణించేందుకు వీలుగా కూచిపూడి, భరతనాట్యంలో శిక్షణ ఇప్పించేందుకు నిర్ణయించారు. నృత్యంలో మెలకువలను తక్కువ కాలంలోనే ఔపాసన పట్టారు. దీంతోపాటు జానపద నృత్యాన్ని నేర్చుకున్నారు. ఆప్పట్నించి బృంద సభ్యులతో కలిసి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నృత్యప్రదర్శనలు ఇచ్చారు. తుని, విశాఖపట్నం, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచారు. అన్నవరం దేవస్థానంలోనూ నాట్యప్రదర్శన ఇచ్చి ప్రశంసలు అందుకున్నారు. విశాఖ జిల్లాల పరిధిలోని దేవస్థానాల్లోనూ నృత్యాలు చేశారు.

నృత్యం చేస్తున్న వైష్ణవి, తులసి

సత్తా చాటాలనే...

జాతీయస్థాయి కూచిపూడి, భరతనాట్యం పోటీల్లో మా ప్రత్యేకత చాటుకోవాలన్నదే లక్ష్యం. చదువులో రాణిస్తూనే సాధన చేస్తున్నాం. నిత్యం గంట సేపు సాధన చేస్తున్నాం. అమ్మ, నాన్న లక్ష్మీగంగాభవాని, లక్ష్మణరావు ఇస్తున్న ప్రోత్సాహం మరువలేనిది. మరిన్ని పోటీల్లో పాల్గొని బహుమతులు సాధిస్తాం. నాట్యంతో మానసికంగానూ ఉత్సాహం వస్తోంది. – వైష్ణవి, తులసి

గీతాలు ఆలపించడంలోనూ...

అటు నృత్యం చేయడంలోనే కాదు...పాటలు ఆలపించడంలోనూ తులసి ప్రత్యేకత చాటుకుంటోంది. చిన్నప్పటి నుంచి అన్నమయ్య కీర్తనలు, సినీగేయాలు సాధన చేసింది. శ్రావ్యమైన గొంతుతో కోయిలకు పోటీ అన్న రీతిలో గీతాలు పాడుతోంది.

శారదానగర్‌లో పారిశుద్ధ్య పనులు

కొత్తూరు(అనకాపల్లి), న్యూస్‌టుడే: శారదానగర్‌లో ఉద్యాన పనాలు, నడక మార్గాలు, చెరువులను పరిశుభ్రం చేసే కార్యక్రమాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. గడ్డి కోసే యంత్రాలను పంచాయతీ సర్పంచి ప్రసన్న లక్ష్మి, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు ప్రారంభించారు. వాకర్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పనిచేసే నాయకులకు గుర్తింపు

కశింకోట: ప్రజల కోసం పాటుపడే నాయకులకు గుర్తింపు ఉంటుందని తెదేపా నాయకులు కొనియాడారు. రాష్ట్ర పట్టణ ఆర్థిక, మౌలిక సదుపాయాల సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణను ఆదివారం తెదేపా కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. వేగి గోపీకృష్ణ, కాయల మురళీధర్, పెంటకోట రాము, సిదిరెడ్డి శ్రీనివాసరావు, కాండ్రేగుల సతీష్, వేగి వెంకటరావు పాల్గొన్నారు.

పీలాను సత్కరిస్తున్న నాయకులు

అ వీ ఇ వీ

విద్యార్థుల పుస్తక పఠనం

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

కశింకోట: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయాధికారి కె.జగన్నాథరావు అన్నారు. 'చదవడం మాకిష్టం' కార్యక్రమంలో భాగంగా ఆదివారం తాళ్లపాలెం గ్రంథాలయంలో విద్యార్థులు పుస్తకపఠనం చేశారు. చరిత్ర, నీతి కథలు, జనరల్ నాలెడ్జ్ తదితర పుస్తకాలను విద్యార్థులతో చదివించారు. ప్రతి ఆదివారం పుస్తక పఠనం చేసి పఠనాభిలాషను పెంచుకోవాలని సూచించారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలో ఆదివారం ఇద్దరు దివ్యాంగులకు ట్రైసైకిల్, వీల్‌ఛైర్‌ను విజువల్ ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు అందించారు. గురుదేవ ఛారిటబుల్ ట్రస్టుకు చెందిన జగదీశ్, అనకాపల్లికి చెందిన నామా చంద్రశేఖర్ ఆర్థిక సహకారంతో వీటిని అందించామని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రుపల్లి వీరయాదవ్ పేర్కొన్నారు.

యూరియా కొరతపై రైతుల ఆగ్రహం

మునగపాక, న్యూస్‌టుడే: ఎరువుల కొరతపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూమకొండ పీఏసీఎస్ ద్వారాగాని , రైతు సేవా కేంద్రాలద్వారా గాని యూరియా ఎరువు సరఫరా చేయడంలేదని, నాట్లువేసి పది రోజులుగడిచినా ఎరువులు వేయక పైర్లు ఎర్రబారిపోయాయని వాపోతున్నారు.

'నిర్వాసితులకు న్యాయం చేయాలి'

నక్కపల్లి, న్యూస్‌టుడే: మండలంలో పరిశ్రమల నిమిత్తం ఏపీఐఐసీ చేపట్టిన భూసేకరణ నిర్వాసితులైన రైతులకు అధికారులు అన్యాయం చేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు అన్నారు. చందనాడలో ఆదివారం ఆయన ఆధ్వర్యంలో రైతులంతా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ నోటిఫికేషన్ ఇచ్చి భూసేకరణ చేపట్టి 14 ఏళ్ల గడిచినా నేటికీ నిర్వాసితులకు న్యాయం జరగలేదన్నారు. ప్రధానంగా ప్యాకేజీపై స్పష్టత ఇవ్వకుండానే పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. భూములు ఇచ్చిన రైతులను దృష్టిలో ఉంచుకుని ప్రకటించినా కటాఫ్ తేదీని మెంచాలని కోరారు. నిర్వాసితులతో కలెక్టర్ చర్చించి న్యాయం చేయాలన్నారు. ఎంపీటీసీ సభ్యుడు గంటా నరసింగరావు, తళ్ల భార్గవ్, అప్పలస్వామి గోవింద్, బాబ్జీ, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.


రైతులతో అప్పలరాజు

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలోని జనసేన కార్యాలయంలో ఆదివారం రూ.4.50 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలైన చెక్కును బాధిత కుటుంబసభ్యులకు ఆదివారం అందించారు. అనకాపల్లిలోని 81వ వార్డులో సాగి సుబ్బరాజువీధికి చెందిన ఆడారి ధనలక్ష్మి, సత్యనారాయణ కుటుంబ సభ్యులకు ఈ చెక్కును రాష్ట్ర పట్టణ ఆర్థిక, మౌలిక సదుపాయాల సంస్థ ఛైర్మన్ పీలా గోవింద్ సత్యనారాయణ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు భీమరశెట్టి రామకృష్ణ అందజేశారు. తెదేపా టీసీ సాధికార సమితి రాష్ట్ర గవర కన్వీనర్ మళ్ల సురేంద్ర, నాయకులు పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న పీలా గోవింద్ సత్యనారాయణ, భీమరశెట్టి రామకృష్ణ

దోషులను కఠినంగా శిక్షించాలి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ కల్తీకి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని జనసేన నాయకుడు తోట నగేష్ డిమాండ్ చేశారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యాన పట్టణంలోని పాండురంగస్వామి దేవస్థానం నుంచి మంగవరం రోడ్డులోని సీతారామస్వామి కోవెల వరకు ఆదివారం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడాలని చెప్పారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను వైకాపా నాయకులు దెబ్బతీశారని పేర్కొన్నారు. రాపాక సత్యనారాయణ, ఇసరపు నాగసత్తిబాబు, గోవిందు, కె.వెంకటరమణ, జి.వి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ సభ్యులు, జనసేన నాయకుల ర్యాలీ

ఆత్మీయ సమ్మేళనం

ఎలమంచిలి, కశింకోట, న్యూస్‌టుడే: వారంతా నలభై ఏళ్ల కిందట ఎలమంచిలి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో చదువుకున్నారు. చదువుకున్న పాఠశాలో ఆదివారం సమావేశమయ్యారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అప్పటి ఉపాధ్యాయులు సావిత్రి, సరోజ, లక్ష్మీకాంతం, పూర్ణవు విద్యార్థులు మంజువాణి, రాజేశ్వరి, మేరీ జ్యోతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలి బాలికోన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు

▼ కశింకోట మండలం నర్సింగబిల్లి ఉన్నత పాఠశాలలో 2011-12లో 10వ తరగతి చదివిన విద్యార్థులంతా ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

వర్సింగబిల్లి ఉన్నత పాఠశాలలో..

వైభవంగా వినాయక నిమజ్జనోత్సవాలు

కశింకోట, లక్ష్మీదేవిపేట, కొత్తూరు (అనకాపల్లి), మునగపాక, న్యూస్‌టుడే: వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాలను వైభవంగా నిర్వహించారు. కశింకోట, వెదురుపర్తి, తాళ్లపాలెం, బంగారయ్యపేట, గొబ్బూరు, ఏఎస్‌పేట తదితర గ్రామాలలో వినాయక విగ్రహాలను ఆదివారం రాత్రి ఊరేగింపుగా శారదానదిలో నిమజ్జనం చేశారు. అనకాపల్లి పన్‌వే ట్రాఫిక్ కూడలిలో ఉన్న బాలగణపతి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధనను, గవరపాలెం ఎల్లపువారి వీధిలో అన్నసమారాధనను జనసేన మండల పార్టీ అధ్యక్షులు భీమరశెట్టి రామకృష్ణ ప్రారంభించారు. భీమునిగుమ్మం వినాయక ఉత్సవ మూర్తిని ట్రాక్టర్‌పై ఊరేగింపుగా తీసుకువెళ్లి శారదానదిలో నిమజ్జనం చేశారు. మునగపాక సంతబయల వినాయక ఆలయం ప్రాంగణంలో ఆదివారం భారీ ఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. అన్నసమారాధనను ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ మందపాటి రాము ప్రారంభించారు. జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, దాడి ముసిలినాయుడు, దిమ్మల అప్పారావు తదితరులు దర్శించుకొన్నారు. ఐదు వేలమందికి అన్నసమారాధన చేశారు.

స్వామిని దర్శించుకొంటున్న మంజు, భక్తులు

భీమునిగుమ్మంలో..

అన్న సమారాధనను ప్రారంభిస్తున్న రామకృష్ణ

ఒ న అచ్యుతాపురంలో రాష్ట్రస్థాయి సదస్సు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: బీసీ రిజర్వేషన్లు అట్టడుగు వర్గాలకు అందని ద్రాక్షలా మారాయని యాత కులాల ఐక్యవేదిక నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. మండల కేంద్రంలో ఆదివారం వీరందరూ సమావేశమయ్యారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ వర్గీకరణ కోసం పోరాటం చేయాల్సి అవసరం ఉందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి వర్గీకరణ సాధించాలన్నారు. వచ్చే నెల 6న అచ్యుతాపురంలో రాష్ట్రస్థాయిలో సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. సంఘం నాయకులు ఐఆర్‌వీ.గంగాధర్, కర్రి రమణ, దుంగా వెంకటరమణ, గుత్తుర్తి అప్పారావు, యాండ్ర అప్పలనాయుడు, రాంబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమావేశమైన ఐక్యవేదిక ప్రతినిధులు

తెదేపా సభ్యత్వ నమోదుపై అవగాహన

నక్కపల్లి, న్యూస్‌టుడే: తెదేపా సభ్యత్వ నమోదు అక్టోబర్ 2 నుంచి ప్రారంభిస్తున్నట్లు తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు తెలిపారు. సారిపల్లిపాలెంలో నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా కార్యకర్తలకు ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారని తెలిపారు. ఐ-టీడీపీ జిల్లా అధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్దం, కొప్పిశెట్టి వెంకటేష్, జానకి శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల ఆందోళన నేడు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులు, కార్మికులను శాశ్వతప్రాతిపదికన నియమించాలని కోరుతూ సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని ఆ సంఘ రాష్ట్ర ఛైర్మన్ కె.దయామణి కోరారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ప్రసంగించారు. సీఐటీయూ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్తామన్నారు. జిల్లా కన్వీనర్ వీవీ శ్రీనివాసరావు, పెంటయ్య, తులసి, సింహాచలం, సూరి అప్పారావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ యలమంచిలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
EP 27/2018 OS 155/2015
Between: కోసూరి వెంకట రమణ ... D.H.R/ వాది
And: మామిడి నూకరత్నం... JDR/ ప్రతివాది

బహిరంగ వేలం ప్రకటన

ఇందు మైన తెలిపిన అమలు పిటీషన్ EP ఉత్తర్వులు మేరకు లోబడి అనగా మహారాజశ్రీ యలమంచిలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి ఆదేశానుసారం. ఇందుల JDR రి చెందిన ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తేది 14.10.2024 ఉదయం 10:30 గంటలకు వేలం మేము బాటి వసూలు కోరు ప్రక్రియను అమలు చయుచట ఉదుగును. ఈ ప్రక్రియ యావత్తు షరతులకు లోబడి ఈ ఆస్తిని వేలు చేయుట ఉరుగును.
ఈ నేపథ్యంను ఈ ప్రక్రియకు లోబడి ఆస్తికి గల కొనుగోలు దారులు శ్రీ కోర్టు వారి ఎటుట హాజరై ఈ వేలంలో పాల్గొన వచ్చునని ఇందు మూలంగా ఈ ప్రకటన ద్వారా లోకులు యావత్తుందికి తెలియజేయదమైనది.

షెడ్యూలు వివరాలు

విశాఖపట్నం జిల్లా, నక్కపల్లి 'సబ్-రి' యస్ రాయవరం మండలం, పెనుగొల్లు పంచాయతీ మరియు గ్రామం, Wet Land in S.No. 68/4 out of AC 0.70 Cents an Extent of AC 0.23 Cents.
భూమికి హద్దులు: తూర్పు: పంట కాలువ, **దక్షిణం:** కొరుప్రోలు నాగయ్య శెట్టి గారి భూమి, **పడమర:** పంట కాలువ, **ఉత్తరం:** సిదిపల్లి కాశి గారి భూమి
D.H.R. విలువ: Rs. 1,50,000/-
జమీను విలువ: Rs. 4,60,000/-
మార్కెట్ విలువ: Rs. 5,46,250/-

ఇట్లు
యర్రా లత్తన్న, సీనా కళ్యాణి
Ph: 9299998091
న్యాయవాదులు, యలమంచిలి

శ్రద్ధాంజలి
మంచి వ్యక్తిత్వంతో వైద్యరంగంలో అందరి మన్ననలు పొంది అశేష లోకాలకు వెళ్లిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. సతీ వియోగం పొందిన డా॥ ఆలా వెంకటేశ్వరరావు గార్ని ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ..
కీ॥శే॥ డా॥ ఆలా రమాదేవి గారు, B.Sc, MBBS
వెంకటరామ హాస్పటల్ అనకాపల్లి
Dr. R.S. రమేష్‌బాబు, B.H.M.S., నర్సింగబిల్లి
R.P. జయబాబు, B.A.B.L, A.R.H.C.
L. పార్వతి, P. శాంతి, K. కమల, T. ప్రసాద్

మేమున్నాం.. మీకు తోడుగా
అనకాపల్లి - 80085 74722
ఎలమంచిలి - 80085 74726
పాయకరావుపేట - 80085 74749

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

?: శ్రీరాంనగర్ కాలనీలో వీధిలైట్లు వెలగడం లేదు. రాత్రి వేళల్లో ఇబ్బంది పడుతున్నాం. – రేవతి, అనకాపల్లి

✓: వీధిలైట్లను పునరుద్ధరించి సమస్యను పరిష్కరిస్తాం. – నానాజీ, జోనల్ ఏఈ

ఎన్.రాయవరం, న్యూస్‌టుడే

?: పెనుగొల్లు-వమ్మవరం రహదారి పక్కన నిత్యం చెత్త పారబోస్తున్నారు. ఈ ప్రాంతమంతా దుర్వాసన రావడంతో రోడ్డుపై ప్రయాణించడానికి జనం ఇబ్బంది పడుతున్నారు. –రాజేష్, స్థానికుడు

✓: రోడ్డు పక్కన చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. చెత్త వేసేందుకు ప్రత్యామ్నాయ స్థలం లేకపోవడంతో చెత్త సమస్య ఎక్కువగా ఉంది. – రమేష్, పంచాయతీ కార్యదర్శి, పెనుగొల్లు

పర్యావరణంపై చిత్రలేఖనం పోటీలు

మునగపాక, న్యూస్‌టుడే: పాటిపల్లి గ్రంథాలయం ఆధ్వర్యంలో ఆదివారం పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. డ్రాయింగ్ ఉపాధ్యాయుడు రామచంద్రరావు పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయం డైరెక్టరు తులసీ, జగ్గ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

గీసిన చిత్రాలతో విద్యార్థులు

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

ఉపాధ్యాయులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ చిరంజీవిరావు, మురు ముత్యాలనాయుడు, ఖాసిం

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కె.కోటపాడుకు చెందిన ఉపాధ్యాయులు సుమతి, రమణ, జ్యోతి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. అవుస్మా ఆధ్వర్యంలో ఆదివారం విశాఖలో జరిగిన కార్యక్రమంలో వీరిని ఎమ్మెల్సీ చిరంజీవిరావు, విశ్రాంత ఉపకులపతి మురుముత్యాలనాయుడు, అయ్యన్న విద్యా సంస్థల అధినేత ఖాసిం, డైరెక్టర్ నూర్జహాన్ అభినందించారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కె.కోటపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భౌతిక శాస్త్రం బోధించేందుకు అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ నాగమణి చెప్పారు. పీజీలో 50 శాతం మార్కులు సాధించిన వారు ధ్రువపత్రాలతో సంప్రదించవచ్చన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబు

బెజవాడ దుర్గమ్మగా అమ్మవారు

దుర్గాదేవి ప్రతిమ

తుది మెరుగులు దిద్దుతున్న కళాకారులు

దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామాల్లో ఆలయాలు, మండపాలను సిద్ధం చేస్తున్నారు. వినాయక చవితి వేడుకలు ముగిసిన నాటి నుంచే కళాకారులు అమ్మవారి విగ్రహాలకు తుదిమెరుగులు దిద్దడంలో నిమగ్నమయ్యారు. భక్తుల అభిరుచులకు తగ్గట్టుగా వివిధ ఆకృతుల్లో రూపుదిద్దుకుంటున్నాయి. రెండు అడుగుల మొదలు 12 అడుగుల ఎత్తులో అమ్మవారి విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. కె.కోటపాడు మండలం చౌడువాడ, రోలుగుంట మండలం కంచుగుమ్మల, భోగాపురం, కొత్తకోట, దొండపూడి ప్రాంతాల్లో దేవతామూర్తుల విగ్రహాల తయారీని కుటీర పరిశ్రమగా చేసుకుని పలు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. చౌడువాడ, గుల్లిపల్లి, ఎ.కోడూరు, పిండ్రంగి గ్రామాల్లో కనకదుర్గమ్మ ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు. భవాని మాలధారణ చేసిన భక్తులు ఆలయాల్లో పీఠాలు పెట్టి నిత్యపూజలతోపాటు కుంకుమ పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. అంబలం పూజలకూ ఏర్పాట్లు చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, రోలుగుంట, కె.కోటపాడు

గట్టు జారుతోంది.. గుండె అదురుతోంది!

కోతకు గురై ప్రమాదకరంగా రహదారి అంచులు

చీడికాడ, న్యూస్‌టుడే

తునివలస చెరువు వద్ద కోతకు గురైన రోడ్డు అంచు

రహదారి మలుపులో..

అర్జునగిరి - చెట్టుపల్లి మార్గంలో చెరువు వద్ద..

కాపా ప్రభుత్వం నిర్మించిన రహదారుల్లో నాణ్యతా లోపాలు బయటపడుతున్నాయి. వర్షాలకు అంచులు కోతకు గురయ్యాయి. ఎదురుగా పెద్ద వాహనాలు వస్తే.. రోడ్డు దిగేందుకు ద్విచక్ర వాహన చోదకులు అవస్థలు పడాల్సి వస్తోంది. చీడికాడ మండలం తునివలస - వింటిపాలెం మార్గంలో 1.25 కి.మీ. దూరం రూ.1.08 కోట్లతో గతేడాది జులైలో రోడ్డు నిర్మాణం జరిగింది. వర్షాలకు ఊర చెరువు వద్ద పలుచోట్ల రోడ్డు అంచులు కోతకు గురయ్యాయి. చెరువు నిండుగా నీరుండటంతో వాహనాలు అదుపుతప్పి పడిపోతే ప్రాణాపాయం తప్పదని చోదకులు భయాందోళన చెందుతున్నారు. అర్జునగిరి - చెట్టుపల్లి మార్గంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.98 లక్షలతో ఈ ఏడాది ఫిబ్రవరిలో కిలో మీటరు దూరం రోడ్డు నిర్మించారు. స్థానిక చెరువు వద్ద మలుపులో వర్షాలకు రోడ్డు అంచులు కొట్టుకుపోయాయి. ఈ విషయాన్ని పంచాయతీ రాజ్ ఏఈ భరణికుమార్ దృష్టికి తీసుకువెళ్లగా.. వర్షాలు తగ్గిన వెంటనే రోడ్డు అంచులకు మరమ్మతు చేయిస్తామన్నారు.

రోడ్డు మీద నిటారుగా ఉన్న విద్యుత్తు స్తంభం, (అంతర చిత్రం) రోడ్డు పక్కన స్తంభం అంచు వరకు కోతకు గురైన గట్టు

ఒక వైపే కాదు.. రెండో వైపూ చూడు

నర్సీపట్నం మండలంలో బలిఘట్టం నుంచి లింగాపురం వెళ్లే దారిలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. రోడ్డు మీదుగా వెళ్లే వారికి స్తంభం నిటారుగా కనిపిస్తున్నా.. దగ్గరకు వెళ్లి చూస్తే.. గెడ్డ ఉద్ధృతికి గట్టుకు కోతకు గురై కనిపిస్తోంది. తక్షణమే స్పందించకపోతే స్తంభం ఒరిగిపోయే ప్రమాదముంది. ఈ విషయాన్ని విద్యుత్తు ఏఈఈ పద్మనాభం దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

యువతరం శిరమెత్తితే - నవతరం గళమెత్తితే
ప్రపంచమే మారిపోతుంది - చీకటి దూరమైపోతుంది.
ఏది ఆనాటి శక్తి - ఏది ఆనాటి సామర్థ్యం

నేటి ఆధునిక సమాజంలో దేశానికి రైతు వెన్నెముక ఎలా ఉన్నాడో, నేటి యువత రేపటి భవిష్యత్తుకి పునాదులు. అలాంటి యువత చెడు అలవాట్లకి, మత్తు పదార్థాలకి బానిసలై తమ అందమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. యువత పాశ్చాత్య సంస్కృతికి (డ్రగ్స్)కి అలవాటు పడకుండా, స్కూల్లో, కాలేజీల్లో తరుచూ సెమినార్లు జరుపుతుండాలి. తల్లిదండ్రులు, సమాజం వాటిపై బాధ్యత వహించాలి.

పి. సూర్యనారాయణ
లేబర్ ఆఫీసర్, చోడవరం.

వ్యసనాలకు దూరంగా యువతను మేల్కొలుపుదాం
యువతరం శిరమెత్తితే - నవతరం గళమెత్తితే
ప్రపంచమే మారిపోతుంది.. చీకటి దూరమైపోతుంది..

ఏది ఆనాటి శక్తి.. ఏది ఆనాటి సామర్థ్యం.. నేటి ఆధునిక సమాజంలో దేశానికి రైతు వెన్నెముకగా ఎలా ఉన్నాడో నేటి యువత రేపటి భవిష్యత్తుకి పునాదులు. అలాంటి యువత చెడు అలవాట్లకి, మత్తు పదార్థాలకి బానిసలై తమ అందమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. యువత పాశ్చాత్య సంస్కృతికి (డ్రగ్స్)కి అలవాటు పడకుండా, స్కూల్లో, కాలేజీల్లో తరుచూ సెమినార్లు జరుపుతుండాలి. తల్లిదండ్రులు, సమాజం వీటిపై బాధ్యతవహించాలి.

ప్రాప్తయిటర్: కుమారస్వామి
వెంకట హర్ష ఎంటర్‌ప్రైజెస్
MS Pipes, Angles, Channels, Squares, Flats, Rounds, GP Pipes, GP Sheets, Roofing Sheets, GL Wire, Binding Wire, Barbed Wire, Chain Link Mess, All types of Nails.
S.No. 117-1 వడ్డాది రోడ్, లక్ష్మీపురం గ్రామం, చోడవరం, విశాఖపట్నం-531036, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 9290833369, 7989213339.
Email: konaswamy27@gmail.com

యువతరాన్ని చిత్తు చేసే మాదకద్రవ్యాలను దూరంగా ఉండాలంటే ఎలాంటి వైద్య సహాయం పొందాలి.

మత్తు అనేది మనల్ని క్రమేణా మనకు మన మీద మనకు పట్టు కోల్పోతూ, చదువు బాధ్యతలు, కుటుంబం, సమాజం, ఉద్యోగాలు ప్రక్కన పెట్టి మత్తుకి బానిసలైపోతాం.

- ఈ విషయంలో తల్లిదండ్రులు, స్కూల్స్, కాలేజీలో పిల్లలతో స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటుకావాలి.
- ఫ్యామిలీ మెంబర్స్ పిల్లలు ఎక్కువగా అబ్జర్వ్ చేయాలి.
- పిల్లలు వారితో తిరిగే ఫ్రెండ్స్‌ని పరిశీలించాలి.
- పిల్లలు వారికి డబ్బులు ఎలావస్తున్నాయనేది పరిశీలిస్తుండాలి.
- పిల్లలు డ్రగ్‌కి అడిక్ట్ అయితే ఫ్యామిలీ అందరూ యాంటీ డ్రగ్స్ రీహేబిటేషన్ సెంటర్స్‌ను సంప్రదించి తగిన కౌన్సెలింగ్ తీసుకోవాలి.

M. నరసింహులు, ABCWO, చోడవరం.

మాదకద్రవ్యాలు - ఆరోగ్యానికి హానికరం

యువతను నిర్వీర్యం చేసే మాదకద్రవ్యాలు హెరాయిన్, క్రొడెక్స్, నల్లమందు, ఆల్కహాల్, సిగరెట్, కాఫ్‌సిరప్, నిద్రమాత్రలు. మనిషిని చిత్తుచేసే ఈ అలవాట్లు మెదడులో డోపమైన్ అనే ఫీల్‌గుడ్ హార్మోనుపై ప్రభావం చూపిస్తాయి. డ్రగ్స్ అలవాటు అలాగే కొనసాగితే మెదడు మళ్లీ, మళ్లీ కావాలని కోరుకుంటూ, వ్యసనంగా మారిపోతుంది. ఇలా అసాధారణంగా వచ్చే గుండెజబ్బు, మధుమేహం, బిపి లాగా డ్రగ్ ఎడిక్షన్ కూడా దీర్ఘకాలంగా పట్టిపీడిస్తుంది.

యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచుదాం..
ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం.

వేచలపు అప్పలరామకృష్ణ
శ్రీ గాయిత్రి జూనియర్ కాలేజ్
వడ్డాది

మాదక ద్రవ్యాలు - ఆరోగ్యానికి హానికరం

Canabis (గంజా)కి బానిసలైనవారు
వ్యసనాలు బారినవారు బైటపడాలంటే...

ఆరోగ్యాన్ని చిద్రం చేసి ఆయుష్షును హరించే ఈ వ్యసనాల విషవలయంలో కూరుకుపోతే వీటిలో నుంచి భయటపడలేని ఒక మానసిక దౌర్భల్యం ఆవహిస్తుంది. ఈ వ్యసనాల నుంచి బైట పడాలంటే డాక్టర్లు, కుటుంబసభ్యుల సహకారంతో సడలని మహా సంకల్పంతో ప్రయత్నిస్తే వాటి నుంచి బైటపడవచ్చు.

తల్లిదండ్రులు, పిల్లలతో స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటు చేయాలి. పిల్లలునప్పుడు భార్యభర్తలు తగువులాడుకోకూడదు. యోగా చేయ్యండి. ఫ్యామిలీ కౌన్సిలింగ్ చేయించి, రిహేబిటేషన్ సెంటర్ ద్వారా వీటి నుంచి బైటపడవచ్చు.

కూడా శైలజ, HWO, APTW (Girls) వసతిగృహం, వడ్డాది.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉందాం...
ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం...

- మాదక ద్రవ్యానికి ఎవ్వరూ కావాలని ఎడిక్ట్ అవ్వరు.
- డ్రగ్‌కి ఎడిక్షన్ అయినవారు, వారు ప్రతి దైనందిన కార్యక్రమాలలో డ్రగ్ లేకపోతే ఉండలేరు.
- డ్రగ్ కొరకు విపరీతంగా ఖర్చుపెట్టడం, డబ్బులు అందుబాటులో లేకపోతే దొంగతనాలకి అలవాట్లు పడతారు.
- డ్రగ్‌కి బానిసైన వ్యక్తికి విపరీతమైన కోపం, విపరీతంగా అరవడం, ఊపిరి ఆడకపోవడం, మనస్సులో ఏకాగ్రత లేకపోవడం, నరాల బలహీనత, చచ్చిపోతాననే భయం, సూసైడ్ అటెమ్ట్ చేయడం, డిప్రషన్‌కి లోనవుతారు.
- శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, సామాజిక ఆరోగ్యం - ఈ మూడూ కలిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం కాబట్టి మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం...

సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
పాత బస్టాండ్ దగ్గర, పెట్రోల్ బంక్ ప్రక్కన, కందర్ప కాలనీ, చోడవరం, అనకాపల్లి జిల్లా
మా వద్ద ప్రత్యేకతలు మరియు సౌకర్యాలు
ఎన్.టి.ఆర్. వైద్యసేవ (AAROGYASRI) & EHS వర్తించు కలదు.

మాదక ద్రవ్యాలు - ఆరోగ్యానికి హానికరం

Canabis (గంజా)కి బానిసలైనవారు
వ్యసనాలు బారినవారు బైటపడాలంటే...

ఆరోగ్యాన్ని చిద్రం చేసి ఆయుష్షును హరించే ఈ వ్యసనాల విషవలయంలో కూరుకుపోతే వీటిలో నుంచి భయటపడలేని ఒక మానసిక దౌర్భల్యం ఆవహిస్తుంది. ఈ వ్యసనాల నుంచి బైట పడాలంటే డాక్టర్లు, కుటుంబసభ్యుల సహకారంతో సడలని మహా సంకల్పంతో ప్రయత్నిస్తే వాటి నుంచి బైటపడవచ్చు.

తల్లిదండ్రులు, పిల్లలతో స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటు చేయాలి. పిల్లలునప్పుడు భార్యభర్తలు తగువులాడుకోకూడదు. యోగా చేయ్యండి. ఫ్యామిలీ కౌన్సిలింగ్ చేయించి, రిహేబిటేషన్ సెంటర్ ద్వారా వీటి నుంచి బైటపడవచ్చు.

Dr. బండారు సత్యనారాయణ, MBBS
సాయిలక్ష్మి నర్సింగ్‌హోం, చోడవరం

మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం - ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మిద్దాం

21-06-1987 నుండి మాదక ద్రవ్యాల వ్యతిరేకదినం జరుపుకుంటున్నాం. ఈ లక్ష్య సాధనకు ప్రభుత్వాలు, సంస్థలు, కుటుంబాలు, వ్యక్తులు పనిచేయాలి.

డ్రగ్ విబ్యూత్ వల్ల ఆరోగ్యం పాడవుతుంది. కుటుంబ సభ్యులతో ప్రేమాను బందాలు తగ్గిపోతాయి. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ముఖ్యంగా యువత గంజాయివంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి. ఆరోగ్య కరమైన సమాజాన్ని నిర్మిద్దాం.

అర్హులందరికీ ఇళ్లు

చోడవరం, బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులందరికీ పక్కా ఇళ్లు మంజూరయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపుతానని గృహనిర్మాణ సంస్థ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు హామీ ఇచ్చారు. జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పీవీఎస్‌ఎన్ రాజు, రాయపురాజుపేట సర్పంచి బొడ్డేడ రామునాయుడు తదితరులు ఆదివారం వేర్వేరుగా ఆయన్ను వడ్డాదిలో కలిసి సన్మానించారు. రామఅప్పారావు, రమేష్, మూలునాయుడు, సరోజిని, స్వామినాయుడు, శ్రీను, నాగఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

తాతయ్యబాబును సత్కరిస్తున్న గాంధీ గ్రామ తెదేపా నాయకులు

నర్సీపట్నంలో నేడు

డ్వాక్రా ఉత్పత్తుల విక్రయం: మున్సిపాలిటీలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో బలిఘట్టంలోని రైతు బజారు వద్ద అర్బన్ మార్కెట్ ఏర్పాటుకానుంది. పురపాలక సంఘం పరిధిలోని స్వయం సహాయక గ్రూపు మహిళలు చేతి వృత్తుల సామగ్రి, ఉత్పత్తులను ఇందులో విక్రయించనున్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం: పురపాలక సంఘ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సమావేశం జరగనుంది.

– న్యూస్‌టుడే, నర్సీపట్నం

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: **సత్యం సుందరం,** ఆడి2: ఆడి3: **దేవర,** ఆడి4: **దేవర, మత్తు వదలరా,** రాజు: **దేవర, సత్యం సుందరం,** బంగార్రాజు: **దేవర**

చోడవరం: శ్రీసాయిలక్ష్మి: **సత్యం సుందరం,** సాయిలక్ష్మి: **మత్తు వదలరా,** పూర్ణ: **దేవర**

అవీ ఇవీ

పంచాయతీ కార్యదర్శుల బదిలీ

రోలుగుంట, న్యూస్‌టుడే: రోలుగుంట మండలానికి ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు బదిలీపై రానున్నారు. మాకవరపాలెం మండలం పి.పి.అగ్రహారం కార్యదర్శి డీఎస్‌వీ అపర్ణ నిండుగొండకు, తాడపాల కార్యదర్శి హైమావతి కొమరవోలుకు, పాపయ్యపాలెం కార్యదర్శి కె.విజయకుమార్ బుచ్చెంపేటకు బదిలీ అయ్యారు.

'జగన్‌ను వెనకేసుకు రావడం విడ్డూరం'

నర్సీపట్నం అర్బన్: తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యే గణేష్ అవగాహన లేకుండా జగన్‌ను వెనకేసుకు రావడం విడ్డూరంగా ఉందని తెదేపా కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు పేర్కొన్నారు. నర్సీపట్నంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గోవిందరావు, మురళీ పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు తగవు

చీడికాడ: ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి (డీపీఎం) లచ్చన్నపై నిరాధార ఆరోపణలు చేయడం తగదని ఆ శాఖ సిబ్బంది పేర్కొన్నారు. మాడుగుల నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చీడికాడలో ఆదివారం సమావేశమయ్యారు.

కూలిన పాత భవనం

నర్సీపట్నం అర్బన్: నర్సీపట్నం-చింతపల్లి రోడ్డులో వెలమవీధి వద్ద పురాతన భవనం ఆదివారం సాయంత్రం కూలిపోయింది. ఈ భవనంలో నిరాశ్రయుడైన ఓ వృద్ధుడు తల దాచుకుంటున్నాడు. ప్రమాదానికి కొద్దిసేపటి ముందే అతను బయటకు వెళ్లాడని స్థానికులు పేర్కొన్నారు.

ఇంటిపై కూలిన చెట్టు

చీడికాడ: వర్షానికి గాలులు తోడవడంతో చినకోనాంలో మొల్లి దేముడు ఇంటిపై ఆదివారం చింతచెట్టు విరిగిపడింది. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది.

కుక్కల దాడిలో దూడ మృతి

నర్సీపట్నం గ్రామీణం: వేములపూడిలో కోరుపోలు మహాలక్ష్మికి చెందిన దూడపై కుక్కల గుంపు దాడి చేసి హతమార్చాయి. కుక్కల బెడద నివారణకు పంచాయతీ పాలకవర్గం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మద్యం సీసాల పట్టివేత

గొలుగొండ: పరిమితికి మించి మద్యం సీసాలను తరలిస్తున్న చోద్యం గ్రామానికి చెందిన వ్యక్తిని కృష్ణదేవిపేట పీహెచ్‌సీ సమీపంలో అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై దివ్య చెప్పారు. పది మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

చోడవరం, రోలుగుంట, న్యూస్‌టుడే: వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రాయపురాజుపేటకు చెందిన సాలాపు నర్సింగరావుకు రూ.1.15 లక్షలు, బలిజిపాలెంకు చెందిన నూకాలమ్మకు రూ.25 వేలు మంజూరయ్యాయి. ఈ మొత్తాన్ని చెక్కుల రూపేణా ఎమ్మెల్యే కేవీఎస్‌ఎన్‌ఎస్ రాజు ఆదివారం వారికి అందజేశారు. రాయపురాజుపేట సర్పంచి బొడ్డేడ రామునాయుడు, తెదేపా మండల అధ్యక్షుడు బొడ్డేడ గంగాధర్, జడ్పీటీసీ పూర్వ సభ్యుడు కనిశెట్టి సన్యాసిరావు పాల్గొన్నారు. అనంతరం రోలుగుంట మండలం గుండుబాడు శివారు బలిజిపాలెం, గుర్రాలపాలెం గ్రామాల్లో పర్యటించారు. రావికమతం మండల నాయకులు గవిరెడ్డి కొండనాయుడు, లోపరాజు, ఆదినారాయణ, రామారావు వెంట ఉన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు

పరిశుభ్రత అందరి బాధ్యత

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పరిసరాలను శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర స్థానికులకు సూచించారు. స్వచ్ఛతే సేవలో భాగంగా ఎన్టీఆర్ మినీస్టేడియంలో ఆదివారం ఉదయం ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వారానికి రెండు గంటలు స్వచ్ఛత కార్యక్రమాలకు సమయం కేటాయించాలని కోరారు. ఒక సారి వాడి పారేసే ప్లాస్టిక్‌ను వినియోగించడం మానేద్దామని ప్రమాణం చేయించారు. అబీద్ కూడలి నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేశారు.

ప్రమాణం చేస్తున్న స్థానికులు, కమిషనర్ సురేంద్ర

స్థానికులతో కలిసి ప్రధాన రహదారిలో వ్యర్థాలను తొలగించారు. వాకర్స్ క్లబ్ సభ్యులు, పలువురు క్రీడాకారులు, పారిశుద్ధ్య విభాగం అధికారి చిట్టిబాబు, తెదేపా పట్టణ ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌పై ఏదీ చిత్తశుద్ధి?

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ, పరిసరాల శుభ్రత అంటూ ప్రకటనలు చేయడం మినహా ఆచరణపై పాలకులు దృష్టిసారించడం లేదు. ఇందుకు గొలుగొండ మండల పరిషత్తు కార్యాలయ సముదాయంలోని పలు భవనాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. పశువుల ఆసుపత్రి, వెలుగు కార్యాలయానికి వెళ్లే దారంతా పిచ్చిమొక్కలతో నిండిపోయింది. హౌసింగ్ ఏఈ కార్యాలయం మట్టూ చెత్త పేరుకుపోయింది. మండల పరిషత్తు కార్యాలయంపై మరిచెట్టు ఏపుగా పెరుగుతోంది. స్వచ్ఛభారత్ పేరుతో ఊరంతా ప్రచారం చేసే అధికారులు.. తమ కార్యాలయ పరిసరాలపై దృష్టిసారించాల్సిన అవసరముంది.

మండల పరిషత్తు కార్యాలయంపై పెరుగుతున్న మర్రిచెట్టు

రోడ్ల మరమ్మతుకు నిధులొచ్చాయి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం ప్రాంతంలో గత ఐదేళ్లలో గోతులతో అధ్వానంగా తయారైన రోడ్ల మరమ్మతుకు నిధులొచ్చాయి. నర్సీపట్నం - కృష్ణదేవిపేట మార్గంలో శివపురం ప్రాంతంలో మరమ్మతుకు రూ.10 లక్షలు, పెదబొడ్డేపల్లి నుంచి మాకవరపాలెం మండలం రాజుపేట వరకు రూ.18 లక్షలు కేటాయించారు. కొద్దిరోజుల్లో పనులు ప్రారంభిస్తామని ఏఈఈ నారాయణరెడ్డి చెప్పారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతుకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు.

రూ.పది వేలు పలికిన బాలగణపతి లడ్డూ

దేవరాపల్లి, న్యూస్‌టుడే: బాలగణపతి యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. నిమజ్జనోత్సవానికి ముందు లడ్డూ ప్రసాదం వేలం నిర్వహించగా రూ.పది వేలు పలికింది. మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు లడ్డూను దక్కించుకున్నారు. ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

వేలంలో లడ్డూను సొంతం చేసుకున్న భాస్కరరావుతో బాలగణపతి యూత్ సభ్యులు

నల్లగొండమ్మ పండగకు సన్నాహాలు

నాతవరం: తాండవ తీర గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించే నల్లగొండమ్మ జాతర అక్టోబరు 1న జరగనుందని ఆలయ కమిటీ తెలిపింది. నాతవరం, నర్సీపట్నం, కోటవురట్ల, కోటనందూరు, తుని, రౌతులపూడి నుంచి భక్తులు ఇక్కడకు వస్తుంటారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేస్తున్నారు. మాధవనగరం, చమ్మచింత గ్రామాల్లో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

చోడవరం, న్యూస్‌టుడే

సమస్య: అంబేరుపురంలో ప్రధాన రహదారితో పాటు రోడ్లన్నీ గోతులు పడ్డాయి. వర్షం పడితే నీరు గోతుల్లో నిలిచి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. – బాలాజీ, అంబేరుపురం

★ ఎన్‌డీబీ నిధులతో రోడ్డును అభివృద్ధి చేస్తాం.

– సత్యప్రసాద్, ఏఈ ఆర్‌అండ్‌బీ, చోడవరం

నర్సీపట్నం - 80085 74743
చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74737

నర్సీపట్నం, న్యూస్‌టుడే

సమస్య: అబీద్ కూడలిలో సాయిబాబా ఆలయ సింహద్వారం వద్ద నున్న కాలువల్లో ఆ ప్రాంతంలోని దుకాణదారులు వ్యర్థాలను పడేస్తున్నారు. దుర్వాసనతోపాటు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – రామచంద్రరావు, నర్సీపట్నం

★ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి వ్యర్థాలను తొలగించి కాలువను శుభ్రం చేయిస్తాం.

– చిట్టిబాబు, మున్సిపల్ కమిషనర్, నర్సీపట్నం

వ్యాధులను నివారిద్దాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం..

- డెంగ్యూ జ్వరం విస్తరిస్తోంది.
- కొబ్బరి మూనెను మీ మోకాళ్ల నుండి కాలి వరకు రాయండి.
- ఇది ఉదయం నుండి రాత్రి వరకు యాంటీ బయాటిక్‌గా పనిచేస్తుంది.
- డెంగ్యూ దోమ మోకాలి ఎత్తుకంటే ఎక్కువ ఎగరదు.
- డెంగ్యూతో బాధపడుతున్నట్లయితే పచ్చయాలకుల గింజలను నోటికి రెండు వైపులా నమలకుండా ఉంచుకోండి.
- ఖాళీ నోటిలో ఉంచడం ద్వారా రక్తకణాలు నార్మల్‌గా మారుతాయి. ప్లేట్‌లెట్స్ వెంటనే పెరుగుతాయి.

డా॥ పి. సంకీర్తి BDS
Rishika Dental Clinic
Consultant Dental Surgeon
Pedda Bazaar, CHODAVARAM
Opp. GCC, Main Road, PADERU
8341854737, 08934-24544

వ్యాధులను నివారిద్దాం.. ఆరోగ్యంగా జీవిద్దాం

★ మంచినీటి నిల్వలు - డెంగ్యూ దోమల నిలయాలు. ★ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొందాం. ★ పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూసుకుందాం. ★ పాత టైర్లను, పగిలిన కుండలను నిల్వ ఉంచరాదు. ★ తాగిన కొబ్బరి బొండాలను పరిసర ప్రాంతాలలో ఉంచరాదు - ముక్కలుగా చేసి పారేయాలి. ★ డెంగ్యూ దోమ మంచినీటిలోనే పెరుగుతుంది ★ ఒంటిమీద కంచరగాడిదలా చారలు కలిగి ఉంటుంది. ★ ఇది సూర్యోదయ సమయం & సూర్యాస్తమయ సమయంలోనే కుడుతుంది.

పై జాగ్రత్తలు పాటించి డెంగ్యూ దోమ బారినుండి అందరికీ అభయహస్తం కల్పిద్దాం

డి.ఎం.హెచ్.ఓ. బ్యాంక్ వద్ద, మహతి సూపర్ స్పెషాలిటీ కోవిడ్ కేర్ సెంటర్ ఎదురుగా, చోడవరం. ఫోన్: 8074288885, 6302456995

అభయ్ ఆరోగ్య హాస్పిటల్

మీ దగ్గర లభించు వైద్యసేవలు: జ్వరం, దగ్గు, ఆయాసం, అలసట, గుండెనొప్పి, వాంతులు, గ్యాస్ట్రిక్ సమస్యలు, విరోచనాలు, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, షుగర్, బిపి, థైరాయిడ్ మరియు వరాల సంబంధిత దీర్ఘకాలపు తలనొప్పి, కళ్ళ తిరగడం, మెడనొప్పి, నడుంనొప్పి, కాళ్ళ చేతులు వీకడం, తిమ్మిర్లు, పక్షవాతం, ఫిట్స్, తరికాళ్ళ మంటలు, మతిమరుపు, చేతులు వణకడం

మొదటిసారి వ్యాధులు చుట్టే అందరిలాగానే, అనేకస

పెందుర్తి

తెరపై ఈనాడు
పెందుర్తిలో..
లక్ష్మీకాంత్
స్క్రీన్-1 - దేవర
స్క్రీన్-2 - సత్యం సుందరం

పండగ రోజుల్లో విశాఖ నుంచి ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: దసరా, దీపావళి, చాత్ పండగ రోజుల్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని వాల్తేరు డివిజన్ 14 జతల ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె సందీప్ తెలిపారు. విశాఖ నుంచి సికింద్రాబాద్, తిరుపతి, బెంగళూరు, అరకు, చెన్నై సెంట్రల్, షాలిమార్, కొల్లాం ప్రాంతాలతో పాటు శ్రీకాకుళం నుంచి తిరుపతికి ప్రత్యేక రైళ్లు నడుస్తాయన్నారు. అదేవిధంగా పలు రైళ్లకు అదనంగా సాధారణ, స్లీపర్, ఏసీ బోగీలను జత చేయనున్నట్లు వెల్లడించారు.

అటల్ టింకరింగ్‌లో సబ్బవరం విద్యార్థుల ప్రతిభ

సబ్బవరం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో నిర్వహించిన అటల్ టింకరింగ్-2024 పోటీల్లో సబ్బవరం ప్రతిభ విద్యాలయం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయిలో ఈ పోటీలకు 7,900 బృందాలు హాజరుకాగా వీరిలో టాప్-100 బృందాలను ఎంపిక చేశారు. వీరిలో అంధ్రప్రదేశ్ నుంచి 7 బృందాలు ఎంపికవగా వీటిలో ప్రతిభ విద్యాలయం నుంచి హెచ్.చంద్రశేఖర్, దాసరి కార్తిక్ బృందాలు ఉన్నాయని విద్యా సంస్థ నిర్వాహకుడు ఆదిరెడ్డి రమణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆదివారం అభినందించారు.

ప్రతిభ కనబరచిన విద్యార్థులకు అవార్డులు అందజేస్తున్న నిర్వాహకులు

ఘనంగా గ్రీన్ కన్స్యూమర్స్ దినోత్సవం

వేపగుంట, న్యూస్‌టుడే: నరవ విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో గ్రీన్ కన్స్యూమర్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ధరిత్రి రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ(డీఆర్‌డీసీ), రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు పీపీటీ, పోస్టర్ ప్రజెంటేషన్, వ్యర్థాల పునర్వినియోగం అంశాలపై పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతులను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.ప్రదీప్‌వర్మ, అకడమిక్స్ డీన్ డి.శాంతారావు, ఈసీఈ విభాగం అధిపతి జీవన్‌రావు, డీఆర్‌డీఎస్ సొసైటీ కార్యదర్శి ఎస్.నానాజీ పాల్గొన్నారు.

విజేతలతో అధ్యావకులు, డీఆర్‌డీసీ సొసైటీ సభ్యులు

జాతీయ నృత్య పోటీల్లో రాణింపు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ఆదర్శనగర్‌లోని యూనిక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి నృత్య పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపినట్లు పాఠశాల కరస్పాండెంట్ కోనేటి ఆదినారాయణ తెలిపారు. స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో జరిగిన పోటీల్లో పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థులు పి.నిత్యఐశ్వర్య హాసిని, ఎస్.నీలిమ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందుకున్నట్లు వివరించారు.

హాసినిని అభినందిస్తున్న నిర్వాహకులు

శరన్నవరాత్రి కరపత్రాల ఆవిష్కరణ

ఎస్ఆర్‌పురం(పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురం గ్రామంలో కొలువైన కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రచార కరపత్రాలను ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ఆదివారం ఆవిష్కరించారు. ఆలయ ధర్మకర్త కాయిత ఎర్రిబాబు ఆధ్వర్యంలో గ్రామపెద్దలు పాల్గొని అక్టోబరు 3 నుంచి జరిగే ఉత్సవాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. కార్యక్రమంలో దూది వెంకటరమణ, గొరపల్లి సోమునాయుడు, గొల్లవిల్లి గణేశ్, యర్ర రమణ, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

అలసత్వానికి నిదర్శనం..

సబ్బవరం, న్యూస్‌టుడే: అధికారుల అలసత్వానికి అద్దం పడుతున్నాయి సబ్బవరం పంచాయతీలో పేరుకుపోతున్న వ్యర్థాలు. గంగిరెడ్ల కాలనీ, కేజీబీవీ, సాయినగర్ కాలనీ, సినిమాహాలు వద్ద భారీ చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. పందులు, కుక్కలు చిందరవందర చేయడంతో పాటు ఇటీవల కురిసిన వర్షాలకు వ్యర్థాలు కుళ్లి తీవ్ర దుర్వాసన వస్తోంది. దోమలు, ఈగల బెడద ఎక్కువవడంతో తరచూ అనారోగ్య బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించాలని కోరుతున్నారు.

సబ్బవరం కేజీబీవీ సమీపంలో పేరుకుపోయిన వ్యర్థాలు

అసంపూర్తి నిర్మాణాలతో అగమ్యగోచరం

సబ్బవరం, న్యూస్‌టుడే

గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద బాలికలు ఉన్నతంగా చదువుకోవడానికి వీలుగా ప్రభుత్వాలు సంక్షేమ వసతిగృహాలను నిర్మిస్తున్నాయి. వీటిని సకాలంలో అందుబాటులోకి తీసుకురావడంలో విఫలమవ్వడంతో లక్ష్యం నీరుగారుతోంది. బాలికలు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. సబ్బవరం మండలంలోని విద్యార్థినులకు ఉపయోగపడేలా సుమారు ఏడేళ్ల క్రితం తెదేపా ప్రభుత్వం రూ.2 కోట్లతో సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వసతి గృహం నిర్మాణానికి చర్యలు చేపట్టింది. సుమారు 80 శాతం నిధులు విడుదల చేసి భవనాన్ని దాదాపు పూర్తి చేశారు. ఇంకో 20 శాతం పనులు పూర్తి చేస్తే వసతి గృహం అందుబాటులోకి వస్తుంది. ఆ సమయంలో ఎన్నికలు జరగడం వైకాపా అధికారంలోకి రావడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. వైకాపా ప్రభుత్వం మిగిలిన నిధులను విడుదల చేయకపోవడంతో నిర్మాణం మధ్యలో నిలిచిపోయింది. ఫ్లోరింగ్, మరుగుదొడ్లు, వంటశాల నిర్మాణం పూర్తి కాలేదు. వసతి గృహం పరిస్థితి అగమ్య గోచరంగా తయారయ్యాయి. సబ్బవరంలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉన్నాయి. ఈ మూడు చోట్ల సుమారు 1000 మంది వరకు బాలికలు చదువుతున్నారు. వీరిలో చాలామంది మండల కేంద్రానికి దూరంగా ఉన్న గ్రామాల నుంచి రోజూ వచ్చి వెళ్తున్నారు. వసతిగృహం పూర్తి చేసి ఉంటే వీరంతా ఇక్కడే ఉండి చదువుకునేందుకు వీలుండేది. మళ్లీ తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ భవనాన్ని పూర్తిచేసి బాలికలకు వసతి భరోసా కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అసంపూర్తిగా వసతి గృహ నిర్మాణం

ఎటువంటి సదుపాయాలు కల్పించని వంట గది

నష్ట పరిహారం అందించాలని నిరసన

వేపగుంట, న్యూస్‌టుడే: ఎల్‌జీ పాలిమర్స్ గ్యాస్ లీకేజీ ఘటనతో అనారోగ్యాలకు గురైన మా కాలనీవాసులందరికీ నష్ట పరిహారం చెల్లించాలంటూ నాయుడుతోట సమీప బంటాకాలనీ వాసులు ఆదివారం ధర్నా నిర్వహించారు. గ్రామ కమిటీ సభ్యులు ఎస్.అప్పలరాజు, ఆనంద్, వినోద్, చినబాబు, సలహా సంఘం సభ్యులు ఈశ్వరరావు ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై తమ నిరసన తెలిపారు. తమ కాలనీకి కిలోమీటరు దూరంలో కంపెనీ దుర్ఘటన జరిగితే మాకు కాకుండా ఎక్కడో రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నవారికి నష్టపరిహారం అందించారన్నారు. వారికి ఇవ్వడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, మమ్మల్ని బాధితులుగా గుర్తించకపోవడాన్ని నిరసిస్తున్నామన్నారు. తమ కాలనీలో ఎల్‌జీ పాలిమర్స్ గ్యాస్‌ను పీల్చి శ్వాసకోశ వ్యాధులకు గురయ్యారన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా తాము అన్ని విధాలా నష్టపోయామన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు మా కాలనీలో సర్వేచేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నష్ట పరిహార సాధనకు ఓ కమిటీ వేసి పోరాటం చేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీఒక్కరూ సహకరించాలని కాలనీవాసులు కోరారు.

బంటాకాలనీలో ధర్నా చేస్తున్న బాధితులు

ఉద్యానపంటల సాగుతో అధిక ఆదాయం

సబ్బవరం, న్యూస్‌టుడే: ఉద్యానపంటల సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి.ప్రభాకరరావు అన్నారు. అమృత ఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ 7వ వార్షికోత్సవాన్ని సంస్థ అధ్యక్షుడు పొట్నూరు అప్పారావు అధ్యక్షతన ఆదివారం సబ్బవరంలో నిర్వహించారు. సమావేశానికి జి.ప్రభాకరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని 41 గ్రామాల్లో సుమారు 1050 మంది రైతులు అమృతఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీలో సభ్యులుగా ఉన్నారన్నారు. రైతులు పండించిన పంటలను ఉత్పత్తిదారుల సంఘానికి విక్రయించడం ద్వారా అధిక మద్దతు ధర పొందవచ్చునన్నారు. రైతులు సంఘాలుగా ఏర్పడి వ్యవసాయం చేస్తే ప్రభుత్వం ద్వారా మరిన్ని ప్రోత్సాహకాలను అందించే వీలుంటుందని పేర్కొన్నారు. మరో అతిథి కె.సుజాత మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపకులు రామకృష్ణ ఆశయాల మేరకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం కంపెనీ వార్షిక నివేదికను అధికారులు, సంఘ సభ్యులు ఆవిష్కరించారు. సీఈవో కె.మౌక్తిక, వ్యవసాయాధికారిణి కిరణ్మయి, వి.రెడ్డినాయుడు, పలువురు కంపెనీ సభ్యులు పాల్గొన్నారు.

వార్షిక నివేదికను ఆవిష్కరిస్తున్న అధికారులు, రైతు ప్రతినిధులు

వైభవంగా పందిరి రాట ఉత్సవం

అప్పన్నపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: దేవీశరన్నవరాత్రి సహిత మహాచండీ హవనం, నిత్య కుంకుమార్చన, అభిషేక ఆరాధన మహోత్సవాలు నిర్వహించేందుకు పందిరి రాట ఉత్సవాలు శనివారం అప్పన్నపాలెం వర్షిణి అపార్టుమెంటులో వైభవంగా నిర్వహించారు. అపార్టుమెంటు జీ-బ్లాక్ నివాసితుల అధ్వర్యంలో ఆక్టోబరు 3 నుంచి 12వ తేదీ వరకు వేడుకలు జరపనున్నారు. ప్రతీరోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించడంతో పాటు, కుంకుమార్చన పూజలు చేస్తామన్నారు. వేడుకల్లో అపార్టుమెంటు మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

యంగ్‌మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సంతబయలు వద్ద యంగ్‌మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల 3 నుంచి 12 వరకు దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నారు. మాజీ సర్పంచి చుక్క రామునాయుడు, ఎంపీటీసీ సభ్యుడు పైలా శ్రీనివాసరావు చేతులమీదుగా శనివారం కొబ్బరికాయ కొట్టి వేదిక ఏర్పాటు పనులు ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ కుంకుమ పూజలతో పాటు అన్నసమారాధన, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్సవంలో పాల్గొన్న అపార్టుమెంటు మహిళలు

కనులపండువగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం ఆదివారం సింహగిరిపై కనులపండువగా జరిగింది. అర్చకులు వేకువజామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ఆరాధన, బాల భోగం సేవలు జరిపారు. శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కమనీయంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని ఆరాధించారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

అవీ ఇవీ

ఉచిత యోగా శిక్షణ

వేపగుంట, న్యూస్‌టుడే: ప్రజాపిత బ్రహ్మకుమారీస్ రాజయోగ మెడిటేషన్ కేంద్రం ఆధ్వర్యంలో అక్టోబరు 3 నుంచి 9 వరకు 7 రోజులపాటు యోగా శిక్షణ తరగతులు జరుపుతున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. పురుషోత్తపురం హెచ్‌బీకాలనీలోని మెడిటేషన్, యోగా కేంద్రంలో ప్రతీ రోజూ ఉదయం 5.30 నుంచి 7 గంటల వరకు, ఉదయం 11 నుంచి 12.30 వరకు, సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7.30 వరకు ఈ తరగతులు ఉంటాయని తెలిపారు. ఈ తరగతులతో అనేక శారీరక మానసిక అనారోగ్యాలకు ఉపశమనం కలుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 6306487030, 6309959858 నంబర్లలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

సుజాతనగర్ సెక్షన్ ఏఈగా శివ దుర్గాప్రసాద్

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ సుజాతనగర్ సెక్షన్ ఏఈగా డి.శివ దుర్గాప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆయన ఇక్కడ ఏఈగా నియమితులయ్యారు. ఆ మేరకు ఆదివారం ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

భగత్‌సింగ్ ఆశయసాధనకు కృషి

పరవాడ(సబ్బవరం), న్యూస్‌టుడే: నిజమైన కమ్యూనిస్టు భావాలు కలిగిన యోధుడు భగత్‌సింగ్ అని సీపీటీయూ ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ అన్నారు. భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని శనివారం పరవాడ బీసీ బాలుర వసతి గృహంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి విద్యార్థులతో కలిసి అంజలి ఘటించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ అతని ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు డి.ఉదయ్, వై.గోవిందరావు, ప్రసాద్, సంతోష్, సూర్య రమణ, తేజ, తదితరులు పాల్గొన్నారు.

మర్యాద పూర్వక కలయిక

పెందుర్తి, న్యూస్‌టుడే: తెలుగునాడు విద్యుత్తు కార్మిక సంఘం నాయకులు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబును ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఏపీఈపీడీసీఎల్ డిస్కం అధ్యక్షుడు బి.ఎం.నాయుడు, విశాఖ జిల్లా అధ్యక్షుడు వేదల నగేశ్, సంఘం ప్రాంతీయ కార్యవర్గ సభ్యులు కె.నాయుడుబాబు, సుందరపు మహేశ్, కోశాధికారి కిలాని సురేశ్, జోన్-3 కోశాధికారి కుసుమంచి రామకృష్ణ, గవర వెంకటరావు, మజ్జి నరసింగరావు, తదితరులు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పని చేయాలని ఎమ్మెల్యే వీరికి సూచించారు.

పంచకర్లకు పుష్పగుచ్ఛం అందిస్తున్న తెలుగునాడు విద్యుత్తు కార్మిక సంఘం నాయకులు

సమస్యా.. మీకు తోడుగా

10 AM - 1 PM

పెందుర్తి : 90598 98721 వేపగుంట: 93472 79909

న్యూస్‌టుడే, వేపగుంట

సమస్య: 98వ వార్డు దుర్గానగర్ ప్రధానద్వారం వద్ద కల్వర్టు ప్రమాదకరంగా మారింది. భూమి లోపలికి కుంగడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని కాలనీవాసులు భయపడుతున్నారు.
– శ్రీనివాసరావు, దుర్గానగర్

సమాధానం: కల్వర్టుకు మరమ్మతులు చేయించి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకుంటాం.
– హేమవతి, జెడ్పీ, జోన్-8

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై పరిశీలన

పెందుర్తి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం గ్రామాల్లో అమలు చేస్తున్న వివిధ పథకాలపై జాతీయ స్థాయి పరిశీలకుల బృందం ఆదివారం సమీక్ష నిర్వహించింది. ఆ మేరకు బృందం సభ్యులు అనిల్ గైక్వాడ్, అనిల్ నింభోర్కర్ పెందుర్తి మండలంలోని పెదగాడి, గుర్రమ్మపాలెం పంచాయతీల్లో పర్యటించారు. వారికి జిల్లా పంచాయతీ అధికారి ఎంవీఏ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ఇన్‌చార్జి ఎంపీడీవో కొల్లి వెంకటరావు, ఈవోపీఆర్డీ దీపిక స్వాగతం పలికారు. బృందం సభ్యులు పంచాయతీల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులు, డ్వాక్రా సంఘాల పురోగతి, ఇతర పథకాలపై సమీక్షించి రికార్డులు పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలు, డ్వాక్రా మహిళలతో స్వయంగా మాట్లాడి పథకాల అమలు తీరు, చేకూరుతున్న లబ్ధిపై ఆరా తీశారు. కార్యక్రమంలో సర్పంచులు కేసుబోయిన లావణ్య, ఉగ్గిన గోవింద రావు, పంచాయతీ కార్యదర్శి రామ్మూర్తి, ఉపాధి హామీ, వెలుగు ఏపీవోలు గోవింద్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

పెదగాడి ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వ పరిశీలకులు

ఇసుక సరఫరాను పెంచి ఉపాధి కల్పించాలి

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందజేసి నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని చినముషిడివాడ కూడలిలో ఆదివారం సిటూ పెందుర్తి జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అన్నిరకాల పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇసుకను ఉచితంగా సరఫరా చేసి ఉపాధి కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సిటూ పెందుర్తి ప్రధాన కార్యదర్శి శంకర్రావు, నాయకులు కె.అప్పలనాయుడు, ఈశ్వరరావు, ప్రభుదేవ, మహేశ్, బీవీ.రమణి, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు.

చినముషిడివాడ కూడలి వద్ద ఆందోళన చేస్తున్న సిటూ నాయకులు, కార్మికులు

ఇంకెన్నాళ్లు.. ఈ అవస్థలు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: 'సరైన రోడ్డు లేక ఏళ్లుగా అవస్థలు పడుతున్నాం. యూజీడీ పనుల కారణంగా బాగున్న రోడ్డు కూడా పాడైపోయాయి. గోతులమయంగా మారిన దారుల్లో రాకపోకలు సాగించలేక నానా ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డు నిర్మించాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయిందని' జీవీఎంసీ 97వ వార్డు శ్రమశక్తి నగర్ కాలనీవాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని ఆరు లేఅవుట్‌లలో రహదారులు గోతులమయం కావడంతో స్వచ్ఛందంగా పూడ్చుకోవడానికి ఉపక్రమించారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు మరింత దెబ్బతిని గోతుల్లో బురద, నీరు నిలిచిపోయి ప్రమాదాలు జరుగుతుండటంతో ఆదివారం సాయంత్రం భవన నిర్మాణ వ్యర్థాలను గోతుల్లో వేసి పూడ్చారు. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి కాలనీలో రోడ్డు బాగు చేయాలని కోరుతున్నారు.

శ్రమశక్తినగర్ కాలనీలో స్వచ్ఛందంగా గోతులు పూడ్చుకుంటున్న కాలనీవాసులు

ఆలయాల రక్షణకు చర్యలు తీసుకోవాలి

కృష్ణరాయపురం(వేపగుంట), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని హిందూ దేవాలయాల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర మర్మందిర్ టోలీ పూడిపెద్ది శర్మ కోరారు. హిందూ దేవాలయాలను అపవిత్రం చేసిన వైకాపా నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జగన్, వై.వి.సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డి చిత్రపటాలతో కృష్ణరాయపురం వినాయకగుడి నుంచి బీఆర్టీఎస్ రహదారి వరకు నిరసన చేపట్టారు. ఉమ్మడి విశాఖ జిల్లా వీహెచ్‌పీ, అర్చక సంఘాల ఆధ్వర్యంలో అక్టోబరు 3న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేయడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ పాల్గొని సంఘీభావం తెలపాలని కోరారు. భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కోకన్వీనర్ విజయ్‌శంకర్ ఫణీంద్ర, రాష్ట్ర బ్రాహ్మణ ఐక్యవేదిక కన్వీనర్ సాయిరామ్, సమరసతా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ మీసాల రవీంద్ర, కొణతాల మీనా, వీహెచ్‌పీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విరసన తెలుపుతున్న వీహెచ్‌పీ, బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు

టవర్‌కు తీగలు.. భయపెడుతున్న పాములు

చినముషిడివాడ(పెందుర్తి), న్యూస్‌టుడే

జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడలోని నేతాజీ పార్కు సమీపంలోని ఓ ప్రయివేటు సంస్థకు చెందిన చరవాణి టవర్‌కు భారీ ఎత్తున తీగలు పాకడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. టవర్ చుట్టూ పిచ్చిమొక్కలు, పెరిగి పాములకు ఆవాసంగా మారాయని పేర్కొంటున్నారు. టవర్ చుట్టూ ఉన్న నివాసాల్లోకి అవి చేరి భయాందోళనకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పాముల బెడద మరింత ఎక్కువైందని తక్షణమే సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించి టవర్ పరిసరాలను శుభ్రం చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



చినముషిడివాడ నేతాజీ పార్కు సమీపంలో చరవాణి టవర్‌కు భారీగా పాకిన తీగలు

కాలువ నిర్మాణంపై హర్షం

వేపగుంట, న్యూస్‌టుడే

గత వైకాపా పాలనలో కాలువలు, రోడ్లు వంటి కనీస మౌలిక వసతులు లేక ప్రజలు నానా అవస్థలు పడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సౌకర్యాలు కల్పిస్తుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భరత్‌నగర్ నుంచి లక్ష్మీనరసింహనగర్ కృష్ణాలయం వెనుకనున్న గెడ్డ వరకు మురుగునీరు పోయేందుకు జీవీఎంసీ అభివృద్ధి నిధులు సుమారు రూ.15 లక్షలతో కాలువ నిర్మిస్తున్నారు. ఇక్కడ ప్రధాన కాలువ లేక మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడే వారమని కాలనీవాసులు తెలిపారు. జీవీఎంసీ అధికారులు, కార్పొరేటర్ రాపర్తి కన్నా స్పందించి నిధులు మంజూరు చేయించారు. ఎట్టకేలకు పనులు ప్రారంభమయ్యాయి. నాణ్యత లోపం లేకుండా పనులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

భరత్‌నగర్ నుంచి లక్ష్మీనరసింహనగర్ గెడ్డ వరకు నిర్మిస్తున్న కాలువ

రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు

పాదల మధ్యలో ప్రమాదకరంగా మ్యాన్‌హోల్ గొయ్యి

పాదలమాటున ప్రమాదం

పరవాడ, న్యూస్‌టుడే: మేజరు పంచాయతీ పరవాడ బీసీకాలనీ నుంచి పీహెచ్‌సీకి వెళ్లే మార్గంలోని సీసీ రోడ్డును ఆనుకుని పొదలమాటున ఉన్న మ్యాన్‌హోల్ గొయ్యి ప్రమాదాలకు నిలయంగా మారింది. గతకొన్నాళ్లుగా మూత లేకుండా మ్యాన్‌హోల్ దర్శనమిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రహదారి వెంబడి విద్యార్థులు, కాలనీవాసులు, సచివాలయ సిబ్బంది, పరిసర ప్రజలు రాకపోకలు సాగిస్తారు. రోడ్డు వెంబడి పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిపోయాయి. దీంతో పాముల సంచారం పెరిగింది. పొదలమాటున మ్యాన్‌హోల్ గొయ్యి ఉండటంతో బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నామని గగ్గోలు పెడుతున్నారు. ఇక్కడ ఏమాత్రం అదుపు తప్పినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి పిచ్చిమొక్కలు తొలగించడంతో పాటు మ్యాన్‌హోల్‌పై మూత ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు

(c) eenadu